www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
27.02.2024
సంపుటి:2 సంచిక:134

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి..

## అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం శుభ పరిణామం

- తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్
- రైల్వేను డెవలప్‌చేస్తే ప్రజల ఉన్నతికి దోహదం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రైల్వేను అభివృద్ధి చేస్తే.. అది ప్రజల ఉన్నతికి దోహదపడుతుందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 'అమృత్ భారత్ స్టేషన్' పథకం కింద రైల్వేస్టేషన్ల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో 15 రైల్వే స్టేషన్లను రూ.230 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నట్లు చెప్పారు. బేగంపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌మీటింగ్ ద్వారా ప్రారంభించారు. బేగంపేటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌తో కలిసి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు విమానాల మాదిరిగా దూసుకుపోతున్నాయని గవర్నర్ అన్నారు. మన రాష్ట్రానికి పలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు వచ్చాయని, భవిష్యత్‌లో మరిన్ని వస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనటం శుభపరిణామం అని తెలిపారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో తెలంగాణకు రావాల్సిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం కానుకగా ఇస్తుందని ఆశిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. దీనిపై రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ లాంటి వారు చొరవచూపాలని కోరారు. దేశం నలుమూలలను కలుపుతున్న అతిపెద్ద ప్రజా రవాణా వ్యవస్థ రైల్వే అని, తక్కువ ధరతో ఎక్కువ దూరం ప్రయాణించవచ్చన్నారు. రైల్వే శాఖకు పూర్తి సహాయ సహకారాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మోదీ అంటే అభివృద్ధికి మారు పేరు అని రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ పేర్కొన్నారు. రైల్వేస్టేషన్ల అభివృద్ధికి, మౌలిక సదుపాయాలకు కేంద్రం భారీ ఎత్తున ఖర్చు చేస్తుందన్నారు. బడ్జెట్‌లో రైల్వే కోసం తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం రూ.4,400కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు.

## మల్టీజోన్–1 ఐజీగా ఏవీ రంగనాథ్..

- మరో ఇద్దరు ఐపీఎస్‌ల బదిలీ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో ముగ్గురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం హైదరాబాద్ సీసీఎస్ జాయింట్ కమిషనర్‌గా ఉన్న ఏవీ రంగనాథ్ మల్టీజోన్ 1 ఐజీగా నియమించారు. ట్రాఫిక్ అడిషనల్ సీపీగా ఉన్న విశ్వప్రసాద్‌ను ఆర్గనైజేషన్ ఐజీగా, మధ్య మండల డీసీపీగా ఉన్న శరత్ చంద్ర పవార్‌ను టీఎస్ న్యాబ్ ఎస్పీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.






## మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్

- లే అవుట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నిర్ణయం
- ఆదాయ సమీకరణ, వనరులపై గవర్నమెంట్ ఫోకస్
- నాలుగేండ్ల నిరీక్షణకు తెరదించిన రేవంత్ సర్కార్
- రాష్ట్రంలో 25 లక్షల మంది దరఖాస్తు దారులకు లబ్ధి
- ప్లాట్ల అమ్మకం కొనుగోళ్లకు తొలగిపోనున్న అడ్డంకులు
- నిర్మాణాలకు బ్యాంక్ లోన్లకు కూడా లైన్ క్లియర్

> తెలంగాణలో లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎంతో మంది గత నాలుగేండ్ల ఎదురుచూపులకు తెరదించింది. 2020లో స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించిన లేఅవుట్లను క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం కల్పించింది. సోమవారం ఆదాయ సమీకరణ, వనరులపై సెక్రటేరియట్‌లో నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మార్చి 31 లోగా మొత్తం రుసుం చెల్లించిన ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వనున్నారు. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ, కోర్టు ఆదేశాలు ఉన్న భూములు మినహా ఇతర లేఅవుట్‌లను క్రమబద్ధీకరించనున్నారు. గతంలో రూ.1,000 చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం ఇవ్వనున్నారు.

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

2020లో ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు రెండు నెలల పాటు గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను స్వీకరించింది. రాష్ట్రంలో అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి దాదాపు 25.44 లక్షల మంది అప్లికేషన్లు సమర్పించారు. కార్పొరేషన్లలో 4.13 లక్షలు, మున్సిపాలిటీల్లో 10.54 లక్షలు, పంచాయతీల్లో 10.76 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఓపెన్ ప్లాట్లు, నాన్ లే అవుట్ కు సంబంధించిన వాటికి దరఖాస్తుదారులు

..మిగతా 2 లో



## ఓడినా ఆ నలుగురి ఘోషే వినిపిస్తోంది

- తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించిండు
- రూ.7లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిన్రు..
- బీఆర్ఎస్ చీఫ్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణ
- మద్దతు ధర అడుగుతున్న రైతులను చంపుతున్నందుకా?
- మరోసారి మోడీ ప్రధాని ఎందుకో కిషన్‌రెడ్డి చెప్పాలె
- సింగరేణి కార్మికులకు బీమా ప్రారంభించిన సీఎం

..మిగతా 2 లో

## రాష్ట్రంలో ప్రతీ నెల జాబ్ మేళా

- నల్గొండ ఎంజీయూలో జాబ్‌మేళా ప్రారంభం
- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం
- త్వరలో ఎంజీయూలోని ఖాళీ పోస్టుల భర్తీ
- ఉద్యోగాలిచ్చేందుకు 127 కంపెనీలు వచ్చాయన్న కోమటిరెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇకపై రాష్ట్రంలో ప్రతినెల జాబ్ మేళాను నిర్వహిస్తామని ఆర్‌అండ్‌బీ, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. యువత ఎంప్లాయీస్‌గానే కాకుండా ఎంప్లాయ్‌క్రియేటర్ గా మారాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 'ప్రతీక్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్మెంట్ స్కిల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ మెగా జాబ్ మేళాకు

..మిగతా 2 లో





## బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అనే వాళ్లను చెప్పుతో కొట్టండి

- బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్‌ఫైర్
- సీబీఐ, ఈడీ తప్పు చేసిన వారిని శిక్షిస్తాయని వెల్లడి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు ఉంటుందంటూ జరుగుతున్న ప్రచారంపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మరో వారం రోజుల్లో తెలంగాణలో లోక్‌సభ అభ్యర్థులను

..మిగతా 2 లో



## 'రైతు బీమా', 'రైతు బంధు' పేరిట.. రూ. 2 కోట్లు మోసం

- బీమా పైసల కోసం 20 మందిని చంపేశాడు!
- చనిపోయినోళ్లను బ్రతికున్నట్లు చూపి 'రైతు బంధు'
- బినామీ బ్యాంక్ అకౌంట్లలోకి నగదు మళ్లింపు
- కొందుర్గు ఏఈవో గోరేటి శ్రీశైలం నిర్వాకం
- ఎల్ఐసీ ఆఫీసర్ల కంప్లైంట్‌తో దర్యాప్తు
- విస్తుపోయే నిజాలు వెల్లడించిన సీపీ అవినాశ్‌మహంతి

> ఓ వ్యవసాయ అధికారి తప్పుడుదారిలో పయనించాడు. నకిలీ పత్రాలు సృష్టించి, బ్యాంకు ఖాతాలు తెరిచి.. అందినకాడికి దోచుకొని ఆస్తిని కూడబెట్టుకున్నాడు. నకిలీ పాత్రల భాగోతం బయటపడటంతో చివరికి సదరు వ్యవసాయాధికారి పోలీసులకు అడ్డంగా బుక్కయ్యాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా కొందుర్గులో చోటుచేసుకుంది. సోమవారం సైబరాబాద్‌సీపీ అవినాశ్ మహంతి మీడియాకు వివరాలు వెల్లడించారు.

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణాలో గొర్రెల పంపిణీ స్కామ్ మరువక ముందే మరో కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రైతు బీమా, రైతుబంధు పథకాల పేరిట వ్యవసాయ శాఖలో ఏఈవో రూ.2 కోట్లు కొట్టేశారు. బతికున్న రైతులను చంపేసి, వారి పేరిట నకిలీ పత్రాలు సృష్టించి రైతు బీమా పథకం కింద కోటి రూపాయలు, రైతుబంధుకు చెందిన మరో కోటిని కాజేశారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన కొందుర్గ్ ఏఈవో గోరెటి శ్రీశైలం, అతనికి సహకరించిన క్యాబ్ డ్రైవర్ ఓదెల వీరస్వామిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు వెనక ఎవరెవరున్నారనే కోణంలో సైబరాబాద్ కమిషనరేట్ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. చనిపోయిన రైతు కుటుంబాలకు మేలు చేయాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చనిపోయిన రైతులకు రైతు బీమా కింద రూ.5 లక్షలు, రైతుబంధు కింద పెట్టుబడి కోసం ఎకరాకు ఏటా 10వేల రూపాయల చొప్పున సాయం చేసింది. ఈ పథకంలోని లొసుగులను అవకాశంగా మార్చుకున్న రంగారెడ్డి జిల్లా కొందర్గు ఏఈవో గోరెటి శ్రీశైలం కుంభకోణానికి తెరలేపారు. కొందుర్గ్ ప్రాంత పరిధిలోని కొందరు రైతుల వివరాలు సేకరించి వారు చనిపోయినట్లు తప్పుడు పత్రాలు సృష్టించారు. వాటి ఆధారంగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసి, సుమారు రూ.కోటి మేర పరిహారం నిధులు స్వాహా చేసినట్లు దర్యాప్తులో తేలింది.
కొందుర్గ్ కు చెందిన 20 మంది బతికున్న రైతులను చంపేసి, 2019 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు అక్రమాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. రైతు బీమా కింద ఇచ్చే పరిహారాన్ని ఎల్ఐసీ చెల్లిస్తుంది. అయితే ఆ క్లెయిమ్‌ల చెల్లింపులకు సంబంధించి ఎల్ఐసీ ఎప్పటికప్పుడు

..మిగతా 2 లో



## 'ధరణి' పై త్వరలో శ్వేత పత్రం

- పోర్టల్ ను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం
- మార్చి 1 నుంచి 7వరకు సదస్సులు
- ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ
- మార్చి 2న ఆరు వేల జాబ్స్‌కు నోటిఫికేషన్
- ప్రాజెక్టుల రీ–డిజైన్ పేరుతో వేల కోట్లు దోపిడీ
- మేధావి కట్టిన 'మహాద్భుతం' కుప్ప కూలుతోంది
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఇరిగేషన్, ఆర్థిక, విద్యుత్ శాఖలపై విడుదల చేసినట్టుగానే త్వరలో 'ధరణి' పై కూడా శ్వేత పత్రం రిలీజ్ చేయబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. భూరికార్డులకు శరాఘాతంగా పరిణమించిన ధరణి పోర్టల్ ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేయబోతున్నామని తెలిపారు. ఎంతో గొప్పగా చెబుతున్న 'ధరణి' పోర్టల్ లో రైతులు, రైతు కూలీలకు ఉన్న 5 గుంటలు, 10 గుంటలు భూమి కూడా సమస్యల్లోకి నెట్టబడిందన్నారు. ఆలోచన రహితంగా ధరణి ఏర్పాటు చేశారని విమర్శించారు. ప్రభుత్వ భూములను వారి సొంత భూములుగా మార్చుకోవడానికి ఒక కుట్ర పూరితంగా ధరణిని ప్రవేశపెట్టారని విమర్శించారు. ధరణికి సంబంధించి గత ప్రభుత్వ పెద్దలు ఎన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేశారో, ఎన్ని లక్షల కోట్ల ప్రజల సొత్తును కొల్లగొట్టారో త్వరలో ప్రజలముందు పెట్టబోతున్నామని వెల్లడించారు. ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో 'తెలంగాణ పునర్నిర్మాణం' పై నిర్వహించిన సెమినార్ కు మంత్రి పొంగులేటి చీఫ్‌గెస్ట్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూశాఖ, ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన 2.45 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని,

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily

మంగళవారం, 27.02.2024 హైదరాబాద్



# కాంగ్రెస్‌లో చేరిన తీగల కృష్ణారెడ్డి, అనితారెడ్డి

- పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడి
- అనంతరం సీఎం రేవంత్‌తో సమావేశం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీఆర్ఎస్‌పార్టీని వీడిన సీనియర్‌నేత, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలతోపాటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తీగల అన్నారు. రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరారు.



# 'రైతు బీమా', 'రైతు బంధు' పేరిట..
# రూ. 2 కోట్లు మోసం

మొదటిపేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తుంది. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో కోటికి పైగా బీమా పరిహారం పక్కదారి పట్టినట్లు గుర్తించింది. ఆ విషయంపై ముంబయిలోని ఎల్ఐసీ ప్రధాన కార్యాలయం ఇచ్చిన సమాచారంతో ఆఫీసర్లు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న సైబరాబాద్ కమిషనరేట్ పోలీసులు దర్యాప్తును స్పీడప్‌చేశారు.

అయితే రైతు బీమా కుంభకోణం కేసు దర్యాప్తు చేస్తున్న క్రమంలోనే రైతుబంధు కింద కోటి రూపాయల నిధులు పక్కదారి పట్టినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. 130 నకిలీ పట్టాదారు (నాన్ క్లైమంట్స్) రైతుల పేరిట నకిలీ ఖాతాలు తెరవడం, దొడ్డి దారిలో నిధులు కాజేసి జేబులో వేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. రైతుబంధు సాయం అందాలంటే భూయజమాని పేరు ధరణిలో నమోదై ఉండటం సహా బ్యాంకు ఖాతా, ఆధార్ అనుసంధానమై ఉండాలి. అంతా పక్కాగా ఉన్నా నిధులు ఎలా మళ్లించారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేయగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి.

**భూముల కొనుగోలు**

శ్రీశైలం ఇలా అక్రమంగా సంపాదించిన సొమ్ముతో తుమ్మలపల్లి వద్ద 8.5 ఎకరాలు, కొందుర్గు వద్ద 2.5 ఎకరాల జాగా కొనుగోలు చేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. కేసును సైబరాబాద్ పోలీసులు విచారిస్తున్నారు. నిందితుడు శ్రీశైలంతోపాటు అతడికి సహకరించిన ఓదెల వీరస్వామిని అరెస్టు చేశామని సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మొహంతి తెలిపారు.



# రాష్ట్రంలో ప్రతీ నెల జాబ్ మేళా

మొదటిపేజీ తరువాయి

ఇప్పటివరకు 20 వేల మంది యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మొత్తం 127 కంపెనీలు 12,733 ఉద్యోగాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళాను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెలా వివిధ కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని కోమటిరెడ్డి చెప్పారు. కష్టపడి చదువుకుని జాబ్ సంపాదించుకుంటూ మళ్లీ చదువుకుంటూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. 'నా కూతురు కూడా జాబ్ సంపాదించుకున్న తర్వాత మరో 150 మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగింది' అని మంత్రి చెప్పారు. ఎంజీ యూనివర్సిటీలో ఖాళీల భర్తీ సీఎం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామని, ఇప్పటికే రూ.100 కోట్లు యూనివర్సిటీ అభివృద్ధికి కేటాయించామని కోమటిరెడ్డి చెప్పారు. ఈ జాబ్ మేళాలో సుమారు 13,000 మందికి 127 పెద్ద కంపెనీలు ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయని, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అరవిందో లాంటి కంపెనీలు జిల్లాకు వచ్చి ఉద్యోగాలు కల్పించడం సంతోషకరమని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో గోనారెడ్డితో అన్నారు.

# 'ధరణి' పై త్వరలో శ్వేత పత్రం

మొదటిపేజీ తరువాయి

వీటి పరిష్కారానికి మార్చి 1 నుంచి 7 వరకు తహసీల్దార్ స్థాయిలో సదస్సులు నిర్వహిస్తున్నామని మంత్రి వెల్లడించారు.

రాష్ట్రాన్ని విభజిస్తే, రాజకీయంగా తీవ్ర నష్టం జరుగుతుందని, ఏపీలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని తెలిసి కూడా ఆరు దశాబ్ధాల తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సోనియాగాంధీ నెరవేర్చారని పొంగులేటి గుర్తు చేశారు. నీళ్లు , నిధులు, నియామకాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలో తీరని నష్టం జరిగిందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాదిలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను, భర్తీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని ఏడాదిలోపే అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు.

నీళ్ల విషయానికొస్తే ఆంధ్రప్రదేశ్ కు మంచి జరిగేల నిర్ణయాలు తీస్కున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ పెద్దలు 80వేల పుస్తకాలు చదివానని, తానే ఇంజనీర్ ను, తానే తాపీ మేస్త్రి ని, తానే ఒక డిజైనర్ ను అంటూ ప్రపంచ అద్భుతం కాళేశ్వరం ప్రాజెక్టును వేగంగా నిర్మించానని ప్రచారం చేసుకున్న ఆ పెద్దమనిషి ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ప్రపంచ అద్భుతం నేడు కుప్పకూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వ అవినీతికి కాళేశ్వరం ఒక నిదర్శనం అన్నారు.

**ముప్పై ఏండ్ల తర్వాత ఆర్ట్స్ కాలేజీ కి..**

30 ఏండ్ల కింద కేబినెట్ మంత్రి హోదాలో సమాచార శాఖ మంత్రిగా డి.శ్రీనివాస్, ఓయూ ఆర్ట్స్ కాలేజీకి వెళ్లారు. అప్పట్లో యూనివర్సిటీ అధికారులు ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఏ మంత్రి కూడా యూనివర్సిటీకి వెళ్లలేదు. వెళ్లే సాహసం కూడా చేయలేదు. గతంలో ప్రణబ్ ముఖర్జీ వచ్చిన సందర్భంలో ఆయనతో పాటు అప్పటి సీఎం కేసీఆర్ హాజరయ్యారు. ఇప్పుడు ముప్పై ఏండ్ల తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ లో సోమవారం అడుగు పెట్టారు.

# ఓడినా ఆ నలుగురి ఘోషే వినిపిస్తోంది

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**




తెలంగాణను మాజీ సీఎం, బీఆర్ఎస్‌చీఫ్‌కేసీఆర్ దివాలా తీయించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం సింగరేణి కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా పథకాన్ని సెక్రటేరియట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండాసురేఖ, సింగరేణి సీఎండీ బలరామ్ లతో కలిసి సీఎం ప్రారంభించారు. ఎంవోయూపై సీఎండీ బలరాం, బ్యాంకర్లు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్ర అప్పులపై వడ్డీలకే ఏటా రూ.70వేల కోట్లు చెల్లించాల్సి వస్తోందని చెప్పారు. ఇంత వేగంగా ఒక రాష్ట్రాన్ని దివాలా తీయించిన సీఎం దేశంలో ఎవరూ లేరని మండిపడ్డారు.

**మోడీని మరోసారి ఎందుకు గెలిపించాలి?**

తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు వారి వంతు పాత్ర పోషించారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గత పదేండ్లుగా వారికి సరైన న్యాయం జరగలేదని, కారుణ్య నియామకాలు లేవన్నారు. కార్మికులకు రూ.1 కోటి బీమా పథకం గతంలో ఎప్పుడూ లేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహజ వనరులను ప్రైవేటు పరం చేస్తోందని విమర్శించారు. ఎన్నో ప్రభుత్వ సంస్థలతో పాటు బొగ్గు గనులకు కూడా వేలం వేస్తోందన్నారు. మోదీని ప్రధానిగా మరోసారి ఎందుకు గెలిపించాలో కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "మద్దతు ధర అడుగుతున్న రైతులను చంపుతున్నందుకు మళ్లీ గెలిపించాలా? వరదలు వచ్చి హైదరాబాద్ నష్టపోతే.. కిషన్‌రెడ్డి ఏమైనా కేంద్ర నిధులు తెచ్చారా?" అని ప్రశ్నించారు.

**జగన్‌కు విందు ఇచ్చి ఒప్పందాలు..**

గత పదేండ్లలో కేసీఆర్, మోడీ కలిసి తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని దుస్థితిని కేసీఆర్ కల్పించారని చెప్పారు. ఓడిపోయిన తర్వాత కూడా ఆ కుటుంబంలోని నలుగురి ఘోష మాత్రమే వినిపిస్తోందని ఎద్దేవా చేశారు. వివాదాల పేరుతో వేలాది ఉద్యోగాల భర్తీని నిలిపివేశారని.. కోర్టు కేసులను పరిష్కరించి నియామక పత్రాలను తాము అందజేస్తున్నామని తెలిపారు. "80 వేల పుస్తకాలు చదివిన మేధావి కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయి. కుంగిపోయిన ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎలా ఎత్తిపోయాలో చెప్పమంటే చెప్పట్లేదు. అన్నారం పగిలిపోయి ఉన్న నీళ్లు వృథాగా పోతున్నాయి. ఏపీ ప్రభుత్వం వందల టీఎంసీలు తరలించుకుపోతుంటే భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. ఏపీ సీఎం జగన్‌కు విందు ఇచ్చి ఒప్పందాలు చేసుకొని కృష్ణా జలాలు ఇచ్చారు" అని ఆరోపించారు. అలా అయితే కోటీశ్వరులూ దరఖాస్తు చేసుకుంటారు

"సంక్షేమ పథకాలు పేదలకు మాత్రమే వర్తించాలని రేషన్‌కార్డు నిబంధన పెడుతున్నాం. లబ్ధిదారుల గుర్తింపు నిరంతరం కొనసాగుతుంది. కొత్త రేషన్‌కార్డులు జారీ చేసి నిరంతరం కొత్త లబ్ధిదారులను చేరుస్తాం. నిస్సహాయులు ఎవరనేది నిర్ణయించడానికి ఏదైనా కొలమానం అవసరం. ఏది లేకుండా పథకం వర్తింపచేస్తే.. కోటీశ్వరులు కూడా దరఖాస్తు చేసుకుంటారు. కొన్నేళ్లుగా వానలు బాగా పడటం వల్లే భూగర్భ జలాలు పెరిగాయి. రాష్ట్రంలో బోర్ల సంఖ్య పెరగటంతో వరి ఉత్పత్తి పెరిగింది. ఇది కేసీఆర్ గొప్పతనం కాదు. ఈ ఏడాది వర్షాలు సరిగా లేకపోవటం వల్ల ఇప్పుడు భూగర్భ జలాలు తగ్గిపోయాయి. ఇప్పుడు భూగర్భ జలాలను కేసీఆర్ పెంచుతారా?" అని సీఎం రేవంత్ ప్రశ్నించారు.

# మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

వెయ్యి రూపాయల ఫీజు చెల్లించి, తమ డాక్యుమెంట్ కాపీని సమర్పించారు. పెద్ద లే అవుట్ స్థలాలకు సంబంధించి రూ.10 వేలు దరఖాస్తు ఫీజుగా చెల్లించారు. అంతటితోనే ఈ ప్రక్రియ నిలిచిపోయింది. అప్పుడు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలన్నీ ప్రభుత్వ నిర్ణయం కోసం నాలుగేండ్లుగా నిరీక్షిస్తున్నాయి. వివిధ కోర్టు కేసులతో ఈ ప్రక్రియ ఆలస్యమైందని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. లక్షలాది కుటుంబాలకు మేలు చేసే ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అప్పటి నిబంధనల ప్రకారమే లే అవుట్ క్రమబద్ధీకరణ చేపట్టాలని సూచించారు. దరఖాస్తుదారులు పూర్తి రుసుము చెల్లించి మార్చి 31లోగా లేఅవుట్ ల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములను తప్ప ఇతర లేఅవుట్ లను క్రమబద్ధీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయంతో దిగువ, మధ్యతరగతికి చెందిన దరఖాస్తుదారులకు మేలు జరుగుతుందని సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. తమ స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవటం ద్వారా ఆయా స్థలాలపై అధికారిక హక్కులన్నీ వారి సొంతమవుతాయి. దీంతో నిర్మాణాలకు అనుమతులు లభించటంతో పాటు, బ్యాంకు రుణాలు పొందేందుకు, స్థలాల క్రయ విక్రయాలకు ఉన్న అడ్డంకులన్నీ తొలిగిపోతాయి.




# తేనె 'వైల్డ్ ఫ్లేవర్స్' ఆవిష్కరణ

- ములుగు ఫారెస్ట్ కాలేజీలో త్వరలో తేనె విక్రయ కేంద్రం
- అటవీ శాఖమంత్రి కొండా సురేఖ వెల్లడి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అటవీ కళాశాల, పరిశోధనా సంస్థ (ఎఫ్ సీఆర్ఐ) ఆధ్వర్యంలో శాస్త్రీయంగా పెంచుతున్న తేనెటీగల కేంద్రం నుంచి తయారు చేసిన ఆర్గానిక్ (సేంద్రియ) తేనెను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. సేంద్రియ ఉత్పత్తులను ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులకు తేనెటీగల పెంపకం, ఆదాయ అభివృద్ధిపై శిక్షణను ఇచ్చేందుకు హైదరాబాద్ శివారు ములుగులో ఉన్న ఫారెస్ట్ కాలేజీలో ప్రత్యేక తేనెటీగల పెంపకం, ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. రైతులతో పాటు ఔత్సాహిక వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, మహిళలకు తేనెటీగల పెంపకంపై వారం రోజుల శిక్షణా కార్యక్రమాలను ఫారెస్ట్ కాలేజీ అందిస్తున్నది. ఈ సెంటర్ ఆధ్వర్యంలో పూర్తి సేంద్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేసిన తేనెను "వైల్డ్ ఫ్లేవర్స్" బ్రాండ్ పేరుతో ఫారెస్ట్ కాలేజీ అందుబాటులోకి తెస్తున్నది. ములుగు ఫారెస్ట్ కాలేజ్ లో త్వరలో ఒక తేనె విక్రయ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డీన్ ప్రియాంక వర్గీస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియల్, ఫారెస్ట్ కాలేజీ డీన్ ప్రియాంక వర్గీస్, తదితరులు పాల్గొన్నారు.


# బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అనే వాళ్లను చెప్పుతో కొట్టండి

మొదటిపేజీ తరువాయి

బీజేపీ ప్రకటించనుందని చెప్పారు. ఇక బీఆర్ఎస్‌తో పొత్తుకు అవకాశం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేసీ, బీఆర్ఎస్ కలిసి పోటీ చేస్తాయని అన్నారని, పోటీ చేశామా? అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలుస్తాయని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దీనికి సమాధానం చెప్పాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌మధ్య పొత్తు అంటే చెప్పుతో కొట్టాలంటూ బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సీబీఐ నోటీసులపైనా బండి సంజయ్ స్పందించారు. సీబీఐ, ఈడీ స్వతంత్ర సంస్థలు, వాటికున్నా అధారాల ఆధారంగా విచారణ చేస్తాయన్నారు. తప్పు చేసినవారిని తప్పకుండా దర్యాప్తు సంస్థలు అరెస్ట్ చేస్తాయన్నారు.

# గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష తేదీ ఖరారు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**




తెలంగాణలో గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీకి ప్రిలిమినరీ పరీక్షకు తేదీ ఖరారైంది. జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. మొత్తం 563 గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ కోసం ఇటీవల టీఎస్‌పీఎస్సీ కొత్త నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 23న మొదలైన ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ మార్చి 14 వరకు కొనసాగనుంది. సెప్టెంబర్/అక్టోబర్‌లో మెయిన్ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది.



# టాక్స్‌వసూళ్లలో అన్ని శాఖలు పోటీ పడాలి

- ఏండ్ల సంది తిష్టవేసిన అధికారులను బదిలీ చేయాలి
- ఆదాయాన్ని తెచ్చే శాఖలకు సొంత భవనాలు నిర్మించాలి
- అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- సమీక్ష సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

టాక్స్ వసూళ్లలో నిర్ధేశించిన వార్షిక లక్ష్యాన్ని అన్ని శాఖలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 2023- 24 కు సంబంధించి వాణిజ్య పన్నులు, ఆబ్కారీ, రిజిస్ట్రేషన్లు, రవాణా, గనులు, భూగర్భ వనరుల శాఖ పన్ను వసూళ్లపై సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వాణిజ్య పన్నుల శాఖలో పన్ను లక్ష్యానికి, రాబడికి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఎందుకు ఉందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గతేడాది వరకు జీఎస్టీ పరిహారం కింద రూ.4 వేల కోట్లకుపైగా చెల్లించేదని, దాని గడువు ముగియడంతో ఆ నిధులు రాకపోవడంతో రాబడిలో వ్యత్యాసం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మద్యం సరఫరా, విక్రయాలకు సంబంధించిన లెక్కలు తేడాలు ఉంటున్నాయని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రతి డిస్టలరీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సరఫరా వాహనాలకు జీపీఎస్ అమర్చి వాటిని ట్రాకింగ్ చేయాలని, బాటిల్ ట్రాకింగ్ సిస్టం ఉండాలని, మద్యం సరఫరా వాహనాలు వే బిల్లులు కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌తో పాటు గతంలో నమోదు చేసిన పలు కేసుల పురోగతిపై నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష సందర్భంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అదే సమయంలో తమ శాఖలోనూ అదే పరిస్థితి నెలకొందని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆదాయాన్ని తెచ్చే శాఖలకు సొంత భవనాలు లేకపోవడం సరికాదని, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌తో పాటు నగరంలో పలు ప్రాంతాల్లో రహదారులపై కంకర కుప్పలుగా పోసి విక్రయిస్తున్నారని, అలా కాకుండా నగరంలో వివిధ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాలను అందుకు వినియోగించాలని పేర్కొన్నారు. ఇసుక విక్రయాలపై సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వే బిల్లులతో పాటు ఇసుక సరఫరా వాహనాలకు ట్రాకింగ్ ఉండాలని, అక్రమ రవాణాకు అవకాశం ఇవ్వవద్దని ముఖ్యమంత్రి సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినందుకుగానూ పలు గనులపై గతంలో జరిమానాలు విధించారని, కేసులు నమోదు చేశారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విధించిన జరిమానాలను వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. గతంలో జరిమానాలు విధించి తర్వాత వాటిని తగ్గించారని, అందుకు కారణాలు ఏమిటో తెలియజేయాలని, దానిపై నివేదిక సమర్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. టీఎస్ ఎండీసీతో పాటు గనుల శాఖలో పలువురు అధికారులు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి తిష్ట వేశారని, కొందరిపై ఆరోపణలున్నాయని, వారిని వెంటనే బదిలీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మాపై కోపంతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు



- చివరి ఆయకట్టు వరకు నీరివ్వండి
- ఎకరం ఎండిపోయిన ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- నీటిపారుదల శాఖ మంత్రికి విజ్ఞప్తి
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రైతుల పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. తమపై కోపంతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందిస్తామని నీటిపారుదల శాఖ మంత్రి చెప్పారని.. అయినా ఇప్పటివరకు సాగునీరు రాకపోవడం బాధాకరమన్నారు. ఒక్క ఎకరం ఎండిపోయిన ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. రైతులు కష్టపడి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, తమను రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ రైతుల ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు నీళ్ల ఇబ్బంది ఉండేది కాదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండు నెలలో అన్నదాతలు సమస్యలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని పంట పొలాలకు నీరు అందించకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎలా తిరుగుతారో చూస్తామన్నారు. రానున్న రోజుల్లో హుజురాబాద్ ప్రజలంటే ఏంటో కాంగ్రెస్ ప్రభుత్వానికి చూపిస్తారని వెల్లడించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

- కుప్పానికి కృష్ణా జలాలు విడుదల చేసిన సీఎం జగన్
- రూ.560.29 కోట్ల ఖర్చు
- కుప్పానికి చంద్రబాబు ఏమి చేశారని ప్రశ్న..?



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సీఎం జగన్ కృష్ణా జలాలను కుప్పం నియోజకవర్గానికి విడుదల చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతిలో భాగంగా రూ.560.29 కోట్ల వ్యయంతో చేపట్టిన కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తిచేశామని తెలిపారు. 35 ఏళ్ల కాలంగా కుప్పంకు ఏమీ చేయని చంద్రబాబును గెలిపించాల్సిన అవసరం ఉందా అని జగన్ ప్రశ్నించారు. చంద్రగిరిలో మంత్రిగా ఉంటూ పోటీ చేసిన చంద్రబాబు చిత్తుగా ఓడారని గుర్తు చేసారు. 35 ఏళ్లు ఇక్కడ ఎమ్మెల్యే గా ఉండి కనీసం ఇళ్లు కట్టుకోలేదనన్నారు. కుప్పం ప్రజలు చంద్రబాబును నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. కుప్పం ప్రజల మంచితనానికి జగన్ హ్యాట్సాఫ్ చెప్పారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క స్కీమ్ ఐనా ఉందా అంటూ ప్రశ్నించారు. 14 ఏళ్లు సీఎం గా ఉండి ఏ ఒక్క ఇంటికైనా మంచి చేశారా అని నిలదీసారు. చంద్రబాబు మంచి చేసి ఉంటే పొత్తులెందుకని ప్రశ్నించారు. కాపులకు చంద్రబాబు చేసిన మంచి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేసారు. దత్తపుత్రుడుతో నాలుగు గోడల మధ్య ప్యాకేజీల గురించి చర్చలు చేస్తారని విమర్శించారు. రంగాను హత్య చేయించింది ఎవరో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. బీసీ సీట్ల పైన డబ్బుతో చంద్రబాబు పెత్తనం చేస్తున్నారని ఆరోపించారు. బీసీ వర్గానికి చెందిన భరత్ ను వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే మంత్రిని చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. కేవలం అవసరానికి వాడుకుని వదిలేసే చంద్రబాబు ఎందుకో ఆలోచించాలన్నారు. ప్రజలను మోసం చేయడానికి రంగుల మేనిఫెస్టో తో వస్తారని అలర్ట్ చేసారు. కుప్పంకు తన హయాంలో జరిగిన మేలును జగన్ వివరించారు. కుప్పంకు కృష్ణమ్మ నీరు..కుప్పాన్ని మున్సిపాలిటీగా.. కుప్పానికి రెవెన్యూ డివిజన్ తెచ్చింది తన హాయంలోనే అని చెప్పారు.



## సీట్ల గురించి పవన్‌ను అడిగే హక్కు ఎక్కడిది..?

- జనసైనికులపై హైపర్ ఆది విమర్శలు
- 24 సీట్లు మాత్రమే తీసుకున్నారంటూ పవన్ పై సొంత అభిమానుల విమర్శలు
- మన నాయకుడిని తక్కువ చేసి మాట్లాడొద్దని హితవు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** జబర్దస్త్ షో ద్వారా క్రేజ్ సంపాదించుకున్న హైపర్ ఆది. టాలీవుడ్ లో సైతం స్టార్ కమెడియన్ గా కొనసాగుతున్నాడు. జనసేనాని పవన్ కల్యాణ్ కు హైపర్ ఆది బిగ్ ఫ్యాన్ అనే విషయం తెలిసిందే. ఎన్నో సందర్భాల్లో జనసేన కార్యకర్తగా ఆయన ప్రసంగాలు చేశాడు. పవన్ ను ఎవరైనా ఒక్క మాట అన్నా... వారికి తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇవ్వడానికి ఏమాత్రం వెనుకాడడు. తాజాగా టీడీపీ జనసేన పొత్తులో భాగంగా జనసేనకు 24 సీట్లను కేటాయించారు. దీంతో పవన్ కల్యాణ్ పై ఆయన అభిమానులు కూడా విమర్శలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైపర్ ఆది స్పందిస్తూ... పవన్ అమ్ముడుపోయే వ్యక్తి కాదని అన్నారు. సినిమాల్లో కోట్ల రూపాయలు సంపాదించే అవకాశం ఉన్నప్పటికీ, ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న వ్యక్తి అని చెప్పాడు. కేవలం 24 సీట్లకే తలొగ్గడం ఏమిటని పవన్ గురించి మాట్లాడుతున్నారని.. 2019లో ఆయనను గెలిపించుకోలేని మనకు ఆయన గురించి మాట్లాడే హక్కు ఉందా? అని హైపర్ ఆది ప్రశ్నించాడు. సొంత కష్టార్జితంతో పార్టీని నడుపుతున్న గొప్ప నాయకుడు పవన్ అని కొనియాడాడు. రోజుకు రెండు కోట్ల రెమ్యునరేషన్ తీసకునే పవన్... సంపాదన మొత్తాన్ని సహాయ కార్యక్రమాలకు పెట్టేసి... ఇప్పుడు దాదాపుగా అప్పు చేసి పార్టీని నడుపుతున్నారని చెప్పాడు. చిన్న పరీక్షలో ఫెయిల్ అయితేనే మనం పది రోజులు బయటకు రాలేమని... అలాంటిది రెండు చోట్ల ఓడిపోయినా రెండో రోజే కౌలు రైతుల కష్టాలు తీర్చిన గొప్ప మనసు పవన్ దని కొనియాడాడు. కులాన్ని, పార్టీని తాకట్టు పెట్టారని, ప్యాకేజీ తీసుకున్నాడని చాలా ఈజీగా కామెంట్ చేస్తున్నారని... ఇలాంటి మాటలు ఎందుకని హైపర్ ఆది అన్నాడు. ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కంటే అధికారంలో ఉన్న వైసీపీ వద్ద ఎక్కువ డబ్బు ఉందని... అలాంటప్పుడు వైసీపీ దగ్గరకు పవన్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించాడు. అభిమానించడం అంటే మనకు అనుకూలంగా ఉన్నప్పుడు జై కొట్టడం... అనుకూలంగా లేనప్పుడు బై చెప్పడం కాదని అన్నాడు. నాయకుడు ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉండటాన్నే అభిమానం అంటారని చెప్పారు. మన నాయకుడిని తక్కువ చేసి మాట్లాడకూడదని హితవు పలికాడు.

## సీఎం జగన్ కొత్త నాటకం మొదలు పెట్టాడు

- శ్రీకాకుళంలో టీడీపీ రా కదలిరా సభ
- సభలో పాల్గొన్న చంద్రబాబు
- వైసీపీలో పేదలు నిరుపేదలయ్యారు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీ అధినేత చంద్రబాబు శ్రీకాకుళంలో ఏర్పాటు చేసిన రా కదలిరా సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం జగన్ పై విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో ఐదేళ్లలో ఏం మార్పులు వచ్చాయని ప్రశ్నించారు.? ఈ పాలనలో రైతులు, మహిళలు, విద్యార్థులు ఆనందంగా లేరని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో పేదలు నిరుపేదలయ్యారు.. పది రూపాయలు ఇచ్చి వంద దోచుకున్నాడని మండిపడ్డారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ముప్పై ఏండ్లు వెనక్కి పోయిందని ఆరోపించారు. జగన్.. పేదలమనిషి అంటూ కొత్తనాటకం ఆడుతున్నారు.. నేను సవాలు చేస్తున్నా ఎలా పేదవాడు అవుతావు జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీకి కంచుకోట శ్రీకాకుళం జిల్లా.. నా మనసుకు దగ్గరున్న జిల్లా శ్రీకాకుళం అని చంద్రబాబు అన్నారు. రా కదలిరా సభలో మాట్లాడుతూ.. అరాచక ప్రభుత్వం ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారా..? అని ప్రశ్నించారు. వైసీపీ రాక్షస పాలనలో అందరూ బాధ్యులే.. తాను కూడా భాదితుడినేనని తెలిపారు. మరోవైపు.. హైదరాబాద్ ను మనం తయారుచేసాం.. దానిని ఎవరూ విధ్వంసం చేయలేదని అన్నారు. ప్రపంచానికి ఐటీ అందించిన పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. 2029 విజన్తో అమరావతి, పొలవరం ముందుకు తీసుకువెళ్లామని చెప్పారు. అయితే.. 2024లో టీడీపీజనసేన గెలుపును ఎవరూ ఆపలేరని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. హుద్‌హుద్, తిత్లీ కంటే వైసీపీ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత తుఫాన్ లా వచ్చిందని దుయ్యబట్టారు. బస్మాసురిడిలా మీ నెత్తిన చేయిపెట్టాడు.. కలియుగ బస్మాసురిడ్ని అంతం చేయటానికి సిద్ధంగా ఉండాలని చంద్రబాబు అన్నారు. జగన్.. తొమ్మిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారు.. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంట్ ఇస్తామని చెప్పారు. మరోపక్క.. బస్సులు కూడా సరిగా లేవు.. రూ.20 కోట్లతో జగన్ బుల్లెట్ ప్రూఫ్ బస్సులు తెప్పించుకున్నారని మండిపడ్డారు. ప్రజాధనం వృధా చేస్తున్నాడు.. పేదలకు అన్నం పెడితే సహించలేని వ్యక్తి పేదవాడా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల రక్తం త్రాగే వ్యక్తి పేదవాడు అవుతాడా.? అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో వెయ్యి రూపాయల ఇసుక ట్రాక్టర్.. నేడు ఎంత..? అని ప్రశ్నించారు. మంత్రి ధర్మాన, స్పీకర్ తమ్మినేని ఇసుక దొంగలేనని ఆరోపించారు. జగన్ నాటకాల ముందు సురభినాటకాలు కూడా పనిచేయవని విమర్శించారు.



## శ్రీవారి మహిళా భక్తులకు గుడ్‌న్యూస్

- టీటీడీ పాలకమండలి సమావేశం
- పలు కీలక నిర్ణయాలకు ఆమోదం
- తాళిబొట్లకు సంబంధించి టెండర్లు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీటీడీ పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా ధర్మప్రచారంలో భాగంగా బంగారు మంగళసూత్రాలను తయారుచేసి శ్రీవారి పాదాల చెంత ఉంచి ఆశీస్సులు పొందిన తరువాత భక్తులకు విక్రయించేందుకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇవి 5 గ్రాములు, 10 గ్రాముల్లో ఉంటాయి.. వీటిని నాలుగు లేదా ఐదు డిజైన్లలో తయారు చేస్తారు. వీటితోపాటు లక్ష్మీకాసులను కూడా తయారు చేయాలని నిర్ణయించారు. వీటిని లాభాపేక్ష లేకుండా విక్రయిస్తామని.. మహిళలకు స్వామివారి కానుకగా టీటీడీ తెలిపింది. అయితే తాజాగా టీటీడీ పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. రూ.4 కోట్లతో 4, 5, 10 గ్రాముల తాళి బొట్లు తయారు చేయాలని నిర్ణయించారు.. నాలుగు కంపెనీలకు టెండర్ కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు తిరుమల పెద్ద జీయర్‌స్వామి అనుమతి మేరకు.. తిరుమల శ్రీవారి ఆలయ ద్వారపాలకులు జయ విజయలకు బంగారు తాపడం చేయించాలని నిర్ణయం తీసుకున్నారు. నడకదారిలో గాలిగోపురం, ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర నిత్య సంకీర్తన అర్చన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. తాళ్లపాక లో అన్నమయ్య కళామందిరం నిర్మాణానికి తీర్మానం చేశారు. ఇటీవల నిర్వహించిన పీఠాధిపతులు సదస్సులో సూచనలకు పాలకమండలి ఆమోదం తెలిపింది.



## నెల్లూరులో ఆందోళనకు దిగిన జనసైనికులు

- పార్టీ కార్యాలయం ఎదుట ఆందోళన
- ఒక స్థానం కూడా కేటాయించకపోవడంపై ఆగ్రహం
- జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** నెల్లూరు జిల్లాలో జనసేనకు ఒక స్థానం కూడా కేటాయించకపోవడంతో జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట నేతలు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. జిల్లాకు సీటు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా.. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ.. జనసేన పార్టీ కోసం గత ఆరు సంవత్సరాల నుంచి నేతలు, కార్యకర్తలు ప్రజా సమస్యల మీద పోరాడుతూనే ఉన్నారని తెలిపారు. ఈ పోరాటాలతోనే పార్టీని బలోపేతం చేసుకున్నామన్నారు. కరోనా సమయంలో ఎవరూ చేయని విధంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించామని పేర్కొన్నారు. ఏడాదిన్నర కాలం నుంచి జనం కోసం జనసేన కార్యక్రమాన్ని కూడా చేపట్టామని మనుక్రాంత్ తెలిపారు. గడపగడపకూ తిరిగామని.. కోట్లాది రూపాయల వ్యాపారాలను వదులుకొని పుట్టిన ఊరికి ఏదో మంచి చేయాలని వచ్చానని చెప్పారు. ప్రజలు తమను ఎంతో ఆదరించారని.. నెల్లూరు సిటీ నుంచి జనసేనకు పోటీ చేసే అవకాశం వస్తుందని భావించానని తెలిపారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ ఈ నియోజకవర్గంలో విజయం సాధించిందని ఆయన గుర్తు చేశారు. నెల్లూరు జిల్లాలో ఒక సీటు కూడా కేటాయించకపోవడంతో నేతలంతా తీవ్ర కలత చెందుతున్నారని మనుక్రాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ తో మాట్లాడి జిల్లాలో ఒక సీటైనా కేటాయించేలా ప్రయత్నం చేస్తామన్నారు. కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని.. తాను ఎంత ప్రయత్నించినా పొత్తులో స్థానం పోయిందని తెలిపారు. ఆ పార్టీ అధ్యక్షుడి నిర్ణయం ప్రకారం తాము ఎన్నికల్లో పని చేస్తామని పేర్కొన్నారు.

## నా సొంత డబ్బులతో 2 సెంట్లు స్థలం ఇచ్చి తిరుతా..!



- బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి
- మస్జీద్ కి రూ. 3 లక్షలు విరాళం
- బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజక వర్గంలోని కొండపేటలోని చార్ కమాన్ మస్జీద్ కి సంబందించి, అసంపూర్తిగా ఉన్న కాంప్లెక్స్ ని టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, బీసీ రాజారెడ్డి గార్ల సహకారంతో 3 లక్షల రూపాయల సొంత నిధులతో 3 గదుల కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా ముస్లిం మత పెద్దలు, నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ..నా తల్లిదండ్రుల సాక్షిగా మాట ఇస్తున్నాను.. బనగానపల్లెలో పేదలకు నా సొంత డబ్బులతో 2 సెంట్ల స్థలం ఇచ్చి తీరుతా! అని వెల్లడించారు. నేను బనగానపల్లె ప్రజలకు రుణపడి ఉన్నాను అని ఆయన పేర్కొన్నారు. కొందరు కావాలనే నాపై తప్పుడు కామెంట్స్ చేస్తున్నారు అని మండిపడ్డారు. నా కుటుంబంపై చేస్తున్న ఆరోపణలు అన్ని ఆ దేవుడే చూసుకుంటాడు అని టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఇక, బనగానపల్లె నియోజకవర్గంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమై.. వారి కష్టసుఖాలను అడిగిమరీ తెలుసుకుంటున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న ఈ తరుణంలో ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ వినూత్నంగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. కాగా, మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన ఆ నాయకుడు.. ప్రజలకు సేవ చేయడమే కాదు.. లెక్కకు మించిన దాన ధర్మాలు, గుప్తదానాలు చేస్తూ ధార్మిక సేవలో తనకు తానే సాటి అని బనగానపల్లె టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి నిరూపించుకుంటున్నారు.



## మాజీ సీఎం కేసీఆర్ గురించి టీడీపీ నేత కీలక వ్యాఖ్యలు

- సీఆర్ మీద బుద్ధా వెంకన్న కీలక వ్యాఖ్యలు
- కేశినేని నానిని విమర్శించే క్రమంలో కేసీఆర్ ప్రస్తావన
- చంద్రబాబు తనకు దేవుడన్న బుద్ధా వెంకన్న

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీ సీనియర్ లీడర్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవలే టీడీపీ నుంచి వైసీపీలోకి వెళ్లిన విజయవాడ ఎంపీ కేశినేని నానిని విమర్శిస్తూ... బుద్ధా వెంకన్న కేసీఆర్ గురించి ప్రస్తావన తెచ్చారు. తెలంగాణ తెచ్చిన వీరుడు కేసీఆర్ అని చెప్పిన బుద్ధావెంకన్న.. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అయినా.. తెచ్చిన కేసీఆర్‌కే పేరు వచ్చిందన్నారు. అలాగే విజయవాడ ఫ్లై ఓవర్ విషయంలో తనకు అన్యాయం జరిగిందని కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో బుద్ధా వెంకన్న అభిప్రాయపడ్డారు. ఫ్లై ఓవర్ కోసం తాను ఉద్యమం చేశానన్న బుద్ధా వెంకన్న.. చంద్రబాబు కట్టారని చెప్పుకొచ్చారు. అయితే తనకు పేరు వస్తుందనే ఉద్దేశంతో కేశినేని నాని తానే తెచ్చానంటూ ప్రచారం చేసుకున్నాడని విమర్శించారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అయినా తెచ్చిన కేసీఆర్‌కు పేరు వచ్చినట్లు.. ఫ్లై ఓవర్ కోసం తాను ఉద్యమం చేస్తే కేశినేని నాని క్రెడిట్ కొట్టేసినట్లు ఆరోపించారు. ఇదే క్రమంలో కేశినేని నాని మీద బుద్ధా వెంకన్న తీవ్ర విమర్శలు చేశారు. కేశినేని నాని ఓ కోవర్టు అంటూ ఫైరయ్యారు. తనను ఇంఛార్జిగా తప్పించడానికి అన్ని ప్రయత్నాలు చేశాడని ఆరోపించారు. రాజీనామా చేస్తానంటూ చంద్రబాబుతో చెప్పి కోఆర్డినేటర్ పదవిని కేశినేని నాని తెచ్చుకున్నాడని మండిపడ్డారు. వైసీపీ నేత వెల్లంపల్లి శ్రీనివాస్‌తో కలిసి కోవర్టుగా కేశినేని నాని పనిచేశారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరోవైపు టీడీపీ తొలి జాబితాలో తన పేరు లేకపోవటంపైనా బుద్ధా వెంకన్న స్పందించారు. టికెట్ కోసం చంద్రబాబును రిక్వెస్ట్ చేస్తామే కానీ.. డిమాండ్ చేయటం సరికాదని బుద్ధా వెంకన్న అభిప్రాయపడ్డారు.





## కుప్పంలో జగన్ రెడ్డి తిప్పలు

- సీఎం జగన్ కుప్పం పర్యటనపై టీడీపీ నేత దేవినేని ఉమా విమర్శలు
- కుప్పం బ్రాంచ్ కెనాల్ కు టీడీపీ 87 శాతం పూర్తి
- 13 శాతం పనులకు జగన్ రెడ్డికి 57 నెలలు పట్టింది

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సీఎం జగన్ కుప్పం పర్యటనపై టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా విమర్శనాస్త్రాలు గుప్పించారు. ఎన్నికల స్టంట్ లో భాగమే కుప్పంలో జగన్ రెడ్డి తిప్పలు అని ఆరోపించారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ కు టీడీపీ 87 శాతం పూర్తి చేస్తే.. మిగిలిన 13 శాతం పనులు చేయడానికి జగన్ రెడ్డికి 57 నెలలు సమయం పట్టిందా? అని ప్రశ్నించారు. 3 లిఫ్టుల్లో 2 లిఫ్టులు టీడీపీ హయాంలో పూర్తి చేయగా, మిగిలిన ఒక్క లిఫ్ట్ పూర్తి చేయడానికి జగన్ రెడ్డికి 5 ఏళ్లు సమయం పట్టిందా? అని అన్నారు. రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం టీడీపీ 5 ఏళ్లల్లో రూ.12వేల కోట్లు ఖర్చు చేస్తే, జగన్ రెడ్డి కేవలం రూ.2వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. హంద్రీనీవాలో 672 కి.మీ. పనులు చేశానని జగన్ రెడ్డి ఎలా మాట్లాడతాడని దేవినేని ఉమా దుయ్యబట్టారు. అవుకు టన్నెల్ పనులు పూర్తి చేసి పులివెందులకు నీళ్లిస్తానన్న హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని తెలిపారు. పరదాలు కట్టుకొని తిరిగే జగన్ రెడ్డికి చంద్రబాబు గురించి మాట్లాడే హక్కు లేదని పేర్కొన్నారు. పట్టిసీమను పూర్తి స్థాయిలో వాడి ఉంటే హంద్రీనీవా ద్వారా కర్నూలు జిల్లా, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీరందేదని చెప్పారు. చంద్రబాబు, లోకేష్ లను తిట్టడానికే ఇరిగేషన్ మంత్రి ఉన్నారని విమర్శించారు. దమ్ముంటే ఇరిగేషన్ మీద శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. ఇదిలా ఉంటే.. జగన్ రెడ్డికి ఇవే చిట్టచివరి ఎన్నికలు.. ఇంతటితో ఆయన రాజకీయ చరిత్ర ముగిసిపోతుందని అన్నారు. మరోవైపు.. నగరిపల్లిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి సీఎం జగన్ పర్యటనపై మండిపడ్డారు. కుప్పంలో చంద్రబాబుపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాటలు సిగ్గు చేటు అని ఆరోపించారు. అభివృద్ధి చేసింది చంద్రబాబు అయితే, బటన్ నొక్కేది జగన్ అని దుయ్యబట్టారు. హంద్రీనీవా జలాలు పులివెందులకు ఇచ్చిన ఘనత చంద్రబాబుదే, అది మరచి జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వాడు, రాష్ట్రానికి ఏమీ న్యాయం చేస్తాడని విమర్శించారు. మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముగ్గురు కలిసి జిల్లా ప్రజల రక్తం తాగారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రేవంత్ ఓ జాక్‌పాట్ సీఎం..!



- మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు
- తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరేస్తే బాగుంటుంది
- షర్మిలను ఏపీకి తరిమారు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టూరిజం శాఖ మంత్రి ఆర్ కే రోజా ఏపీ, తెలంగాణ రాజకీయాలపై ఆసక్తి కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతూ.. రేవంత్ జాక్ పాట్ లో సీఎం అయ్యారని, ఆయనకు ఏం చేయాలో అర్థంకాక ఏపీ రాజకీయాలపై పడ్డారని అన్నారు. ఇప్పటికే వైఎస్ షర్మిలను ఏపీకి తరిమారని, ప్రస్తుతం నన్ను ఎక్కడికి తరమాలో ఆయనకు అర్థం కావడం లేదు అని మండిపడ్డారు. రేవంత్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరేస్తే బాగుంటుంది. కానీ సీఎం జగన్ పై, నాపై ఆరోపణలు చేయడం సరైంది కాదని హితవు పలికారు. ఇక చేపల పులుసు ప్రస్తావన తీసుకొస్తూ.. "కావాలంటే ఏదైనా హోటల్ నుంచి రేవంత్ కు ఆర్డర్ పెడుతా" అంటూ పంచులు వేశారు. తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణ కలిసి ఉండాలని, విభజన చట్టం ప్రకారం ఏపీకి రావాల్సిన హక్కులు దక్కాలన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ఏపీ ప్రజలను మోసం చేసిందన్నారు. విభజన హక్కులు పరిష్కరించకుండా కాంగ్రెస్ ఏపీపై ప్రేమ ఒలబోస్తుందని ఆమె అన్నారు. ఏపీ రాజకీయాలపై రోజా స్పందిస్తూ.. ఆడపిల్ల, ఈడపిల్ల అంటూ నాటకాలు ఆడుతుందని వైఎస్ షర్మిలనుద్దేశించి రోజా అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే షర్మిల ఏపీ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిందని, రాహుల్ నుంచి లబ్ధి కోసమే ఆమె రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. కాగా ఇటీవల రేవంత్ రెడ్డి కృష్ణా జలాలను రాయలసీమకు మళ్లించడానికి తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మధ్య రహస్య ఒప్పందం కుదిరిందని రోజాపై ఆయన తరచూ ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. నగరిలోని రోజా నివాసంలో కేసీఆర్, జగన్ డీల్ కుదుర్చుకున్నారని రేవంత్ ఆరోపించారు. 2019 ఆగస్టులో కంచి వరద స్వామి ఆలయానికి వెళ్తూ నగరిలోని రోజా ఇంటికి కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు వెళ్లారు. రోజా తన నివాసంలో కేసీఆర్ కు విందు ఏర్పాటు చేశారు. రోజా ఇంటికి కేసీఆర్ వెళ్లిన తర్వాత కృష్ణా జలాలను రాయలసీమకు మళ్లించేందుకు జగన్ రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి శ్రీకారం చుట్టారని సీఎం రేవంత్ ఆరోపించారు.



## టీడీపీలో చేరిన మరో వైసీపీ ఎమ్మెల్యే

- నారా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరిక
- లైన్లో మరో వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ
- టీడీపీలో చేరిన పెనమలూరు ఎమ్మెల్యే

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో పార్టీల మధ్య నేతల వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా వైసీపీ ఎమ్మెల్యే కొలుసు పార్థసారథిని టీడీపీలో చేరారు.టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో కొలుసు పార్థసారథి టీడీపీ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు మరికొంతమంది వైసీపీ నేతలు సైకిల్ పార్టీలో చేరిపోయారు. పెనమలూరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న కొలుసు పార్థసారథిని ఇప్పటికే టీడీపీ తమ అభ్యర్థిగా ప్రకటించింది. పార్టీలో చేరకముందే ఆయనను నూజివీడు ఇంఛార్జిగా నియమించిన చంద్రబాబు.. తొలిజాబితాలోనే ఆయనను నూజివీడు అభ్యర్థిగా బరిలోకి దింపుతున్నట్లు ప్రకటించారు. మరోవైప పెనమలూరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న కొలుసు పార్థసారథిని మరోసారి అక్కడి నుంచి బరిలో నిలిపేందుకు వైసీపీ అధిష్టానం ఇటీవల తిరస్కరించింది. ఆయన స్థానంలో జోగి రమేష్‌ను పెనమలూరు ఇంఛార్జిగా ప్రకటించింది. దీంతో వైసీపీకి రాజీనామా చేసిన కొలుసు పార్థసారథి టీడీపీలో నూజివీడు టికెట్ దక్కించుకున్నారు. అయితే వైసీపీ విధానాలు నచ్చకే ఆ పార్టీని వీడినట్లు పార్థసారథి తెలిపారు. వైసీపీ విధానాలతో భవిష్యత్తు ఉండదని గ్రహించే ఆ పార్టీని వీడినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వైసీపీలో ప్రాధాన్యం లేదన్న పార్థసారథి.. చంద్రబాబు విజన్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమన్నారు. పార్థసారథితోపాటు వైసీపీ నేతలు బొప్పన భవకుమార్, కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రశేఖర్ టీడీపీలో చేరారు. మరోవైపు రెండురోజుల్లో తాను కూడా టీడీపీలో చేరనున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రకటించారు. సోమవారం అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

■ ఎమ్మెల్యే గడ్డం వినోద్

**మంచిర్యాల, విశాల భారతి:**బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ అభివృద్ధి నిమిత్తం 3 ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. బెల్లంపల్లి ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. బెల్లంపల్లిని అభివృద్ధి పథంలో నడపడమే తన లక్ష్యమని తనకు సహకరించిన ప్రజలకు, నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ సోషల్ మీడియా వారియర్ బాలు యాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడవి పంది దాడిలో గాయపడ్డ గ్రామస్తుడు



**మంచిర్యాల, విశాల భారతి:**బెల్లంపల్లి నియోజకవర్గం పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన ఎండలపోశం ఒన్నాల రాజయ్య మామిడి తోటల్లో కూలిపనికి వెళ్ళాడు. ఆ సందర్భంలో అతడిపై అడవిపంది దాడి చేసి గాయపరిచింది. దీంతో అతడిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలిసి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామచందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి ఆసుపత్రికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. వారితో పాటు భూమయ్య, మండల ప్రధాన కార్యదర్శి జాడి మహేష్, ఆగిడి అశోక్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేట్ బాలు యాదవ్ తదితరులు ఉన్నారు.



# కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మంచిర్యాల, విశాల భారతి:**బెల్లంపల్లి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో బెల్లంపల్లిలోని 13వ వార్డు, కాసిపేట, నెన్నెల మండలాలకు సంబంధించిన 233 కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద, ఆడబిడ్డ ఉన్న కుటుంబాలకు ఈ కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు, బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఓబీసీ చైర్మన్ బండి ప్రభాకర్ , కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త, అధికారులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# రూ.1.60 లక్షల ఎల్ఓసి అందజేత



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామానికి చెందిన నర్సయ్య గుండె ఆపరేషన్ కోసం హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. వారిది పేద కుటుంబం కావడంతో ఆపరేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించారు. ఆయన ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి రూ.1,60,000ల ఎల్ఓసిని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు దాని కాపీని అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# అన్నదాన సత్రం ప్రారంభోత్సవంలో మాజీ ఎంపీ

**నారాయణఖేడ్, విశాల భారతి:**జరా సంఘం మండలం కేంద్రంలోని కేతకి సంగమేశ్వర దేవస్థానం పరిధిలో వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో నిత్యా అన్నదాన సత్రం ప్రారంభోత్సవంలో మాజీ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కర్, హనుమంతరావు పటేల్, మాజీ ఎంపిటిసి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# తడి, పొడి సాగుపై అవగాహన

■ పద్మపాని స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ అణిరుమ

**సైదాపూర్, విశాల భారతి:**కోర్‌కార్బన్ ఎక్స్ సొల్యూషన్స్ హైదరాబాద్ వారి సహకారంతో పద్మసాని స్వచ్ఛంద సంస్థ కరీంనగర్ ఆధ్వర్యంలో సోమవారం సైదాపూర్ గ్రామంలో భూంపల్లి రవి రైతు వ్యవసాయ క్షేత్రంలో వరిలో నీటిగొట్టం ఉపయోటించి తడి పొడి విధానం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పద్మసాని స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ అణిరుమ ఈ విదానంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. తడిపొడి విధానం అమలు చేస్తున్న పద్ధతి ద్వారా అధిక పిలకలు రావడం, దోమపోటు ఉధృతి తగ్గిందన్నారు. అలాగే నీటి వినియోగం తగ్గుతుందని చెప్పారు. దీంతో నీటి పొదుపు, నీటి వినియోగం, తెగుళ్ల నివారణ, దోమపోటు నివారణ, వరిలో మిథేన్ వాయువు తగ్గింపు వరిలో తడి పొడి విదానంతో గాలి వెలుతురు, వేర్లకు ఆక్సిజన్ అందడం వల్ల దృఢమైన వేరు వ్యవస్థ, అధిక పిలకలు రావడం లాంటి ఉపయోగాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కో ఆర్డినేటర్ కానుగంటి మధుకర్ రెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్ కానుగంటి బిక్షపతి రైతులు ప్రశాంత్ బుంపెల్లి రవి రైతులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ చైర్మన్ గా గిరిధర్ రెడ్డి

**నూతనకల్, విశాలభారతి:** తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్గా నూతనకల్ మండలానికి చెందిన తీగల గిరిధర్ రెడ్డిని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రకటించారు. ఈ సందర్భంగా తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించినందుకు గాను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ కి కృతజ్ఞతలు తెలియజేశారు మార్కెట్ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్గా గిరిధర్ రెడ్డిని నియమించడంతో పలువురు హర్ష వ్యక్తం చేశారు.



# పట్టుదల ఉంటే సాధన సులభతరం అవుతుంది

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం భీమ్‌గల్ పట్టణ కేంద్రానికి సంబంధించిన న్యూ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి తరుపున విద్యార్థులకు మార్చ్ ఫస్ట్ స్కాట్ చెయ్యటానికి అవసరమైన రెండు బ్యాండ్ డ్రమ్స్,స్టిక్స్ ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమ్‌గల్ ఎస్సై హరిబాబు,సర్వ సభ్య సమాజ్ అధ్యక్షుడు శవ్వ అశోక్,మహిళ సంఘాల సీనియర్ నాయకులు హాజరై విద్యార్థులకు ఈ డ్రమ్స్ అందజేశారు. విద్యార్థులు ఏదైనా సాధించాలన్న తపన ఉంటే వారికి కావాల్సిన సామగ్రిని అందజేయడంలో మా న్యూ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఎప్పుడూ ముందు ఉంటుంది అని యూత్ అధ్యక్షుడు రావుట్ల అరవింద్ తెలిపారు. అలాగే క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రథమ కనబర్చిన విద్యార్థులకు ఎస్సై చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నగేష్, రామ్, శ్రీకర్, కస్తూర్బా పిటి సువర్ణ, అధ్యపకురాలు రజిత,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీల నియామకం

■ మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్



**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండలంలోని అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీల నియామకాన్ని త్వరలో చేపట్టనున్నట్లు అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్ తెలిపారు. మండలంలోని ముల్కనూర్ నూతన అంబేద్కర్ భవన్ లో ఇటీవలే అంబేద్కర్ సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అంబేద్కర్ సంఘం తాత్కాలిక కమిటీని నియమించారు. మండల కన్వీనర్ గా ముల్కనూర్ గ్రామానికి చెందిన ఎల్తూరి ప్రేమ్ రాజ్ ని ఎనుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ మండలంలో తాత్కాలిక కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యచరణ రూపొందించనున్నట్లు వెల్లడించారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి గ్రామ కమిటీల నిర్మాణం చేపడుతామన్నారు. గ్రామ కమిటీల నిర్మాణం అనంతరం పూర్తిస్థాయి మండల కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.



# ఖచ్చితమైన వాతావరణ అంచనాలకు సమిష్టి కృషి అవసరం

■ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ తల్లాప్రగడ

**పటాన్‌చెరు,విశాలభారతి,:**ఖచ్చితమైన వాతావరణ అంచనాలకు అన్ని విభాగాల నుంచి సమిష్టి కృషి అవసరమని అమెరికాలోని పర్యావరణ మోడలింగ్ కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ తల్లాప్రగడ స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'వాతావరణం, వాతావరణం యొక్క సంఖ్యాపరమైన అంచనాలో పురోగతి: సవాళ్లుఅవకాశాలు' అనే అంశంపై సోమవారం నిర్వహించిన ఆతిథ్య ఉపన్యాసంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖచ్చితమైన వాతావరణ అంచనాల సవాళ్లను పరిష్కరించడానికి భావితరం శాస్త్రవేత్తలకు శిక్షణ ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ విజయ్ నొక్కి చెప్పారు. వాతావరణ అంచనా నమూనాల భాగాలు, వేగం, ఖచ్చితత్వం మధ్య ఉన్న వ్యత్యాసాలు, విపత్తు నిర్వహణలో సంఖ్యాపరమెన అంచనాల పాత్ర గురించి ఆయన చర్చించారు. తుఫాను విశ్లేషణ, ముందస్తుగా పసిగట్టే వ్యవస్థ (హెచ్ఎఎఫ్ఎస్), విపత్తు సంసిద్ధత కోసం ఉష్ణమండల తుఫాను అంచనాలను మెరుగుపరచడంలో దాని పాత్రను కూడా ఆయన నిశదీకరించారు. పర్యావరణంపై గ్రీన్ హౌస్ ప్రభావం గురించి డాక్టర్ విజయ్ ఆందోళన వ్యక్తపరుస్తూ, ఎన్ నినో, లానినా వంటి వాతావరణ మార్పుల ప్రభావాలను వివరించారు. గాలి, సముద్ర ఉష్ణోగ్రతలలో ప్రపంచ సగటు పెరుగుదల, మంచు కరిగి సముద్ర మట్టాలు పెరగడం ద్వారా వాతావరణ వ్యవస్థ వేడెక్కడాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు సంధించిన ప్రశ్నలకు సవివర జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. తొలుత, భౌతిక శాస్త్ర అధ్యాపకుడు ప్రొఫెసర్ టి.విశ్వం అతిథిని స్వాగతించగా, కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ ఐ.వీ.సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు. పలువురు భౌతికశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ విజయ్ ని సత్కరించి, శాలువ, జ్ఞాపికలను అందజేశారు.



# పరిక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

**బాల్కొండ, విశాల భారతి:**పట్టుదలతో చదివితే విజయం మన దగ్గరికే వస్తుందని నిజామాబాద్ జిల్లా ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్ అన్నారు. భీమ్‌గల్ మండలం బోయగల్లీలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను ఎన్ఎస్యుఐ అధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పరీక్షల కోసం ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని,కృషి ఉంటే మనిషులు ఋషులౌతారని అన్నారు. విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటలల్లో కూడా ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు ఆర్గుల అక్షయ్, వైస్ ప్రెసిడెంట్ పృథ్వీ రాజ్, పవన్ రెడ్డి,మొండి దినేష్, అజయ్ రెడ్డి,వినయ్,శ్రీకాంత్,సంజయ్, సాయి చరణ్,నితిన్,లోకేష్,మహేష్ పాల్గొన్నారు.

# సీఐని సన్మానించిన నాయకులు



**మాడుగుల, విశాల భారతి:**ఇటీవల మాడుగుల మండలం నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన విష్ణువర్ధన్ రెడ్డిని.. కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె పవన్ కుమార్ రెడ్డి, నల్లచెరువు మాజీ సర్పంచ్ మాలతి కృష్ణారెడ్డి , మాడుగుల పిఎసిఎస్ డైరెక్టర్ కల్లు రాజవర్ధన్ రెడ్డి, మాడుగుల పిఎసిఎస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల బిఆర్ఎస్ యువజన కోశాధికారి గోరంట్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్నార్ పరిశ్రమంలో సిఐటియుని గెలిపించండి

■ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్

■ మెరుగైన వేతన ఒప్పందం సిఐటియుకే సాధ్యం

**పటాన్ చెరు,విశాలభారతి:**కార్మికుల కష్టసుఖాల్లో వెన్నంటు ఉండే సిఐటియునే గెలిపించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ పెన్నార్ కార్మికులకు పిలుపునిచ్చారు. పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో ఆదివారం రాత్రి జరిగిన పెన్నార్ పరిశ్రమ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇస్నాపూర్ ఎంపీటీసీ సభ్యులు గడ్డం శ్రీశైలం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్నార్ పరిశ్రమలో బిఆర్టీయు అధికార గుర్తింపు యూనియన్ గా ఉండి ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని, వేతన ఒప్పందాన్ని మోసం చేసిందని విమర్శించారు. పరిశ్రమలో కార్మికులకు వేధింపులతో పాటు మెమోలు ఎక్కువైనాయని ఆరోపించారు. క్యాంటీన్ రేట్లు పెంచారని, కార్మికుల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారానికి నోచుకోకపోవడం దారుణం అన్నారు. కార్మికుల సమస్యల మీద అవగాహన ఉన్న సంఘం సీఐటీయు మాత్రమే అని, పెన్నర్ పరిశ్రమలో మంచి వేతన ఒప్పందం, కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సీఐటీయూనే గెలిపించాలని కార్మికులందరిని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్, ఉపాధ్యక్షులు కే. రాజయ్య, పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, పెన్నార్ పరిశ్రమ నాయకులు శేషగిరి, త్రిమూర్తులు, రాజు, జయ కుమార్, పాండురంగారెడ్డి, ఐఎన్టియుసి నాయకులు రెహమాన్, శివపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించిన మధు శేఖర్



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణ కేంద్రానికి చెందిన రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ దేవర సోమేశ్వర్ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు, ఏంజే హాస్పిటల్ అధినేత డా.మధుశేఖర్ ఆ కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమేశ్వర్ చేసిన సేవలు గుర్తుచేసుకున్నారు. ఆయన వెంట కౌన్సిలర్ తుమ్మ భూదేవి ముతెన్న, పర్స జయంత్, సుశాంత్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com






## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు

పూర్వ సీనియర్ జర్నలిస్ట్ కంకణాల రాజేశ్వర్

**బాల్కొండ, విశాల భారతి:** వివాదరహితులు, పాత్రికేయుల సమస్యల పట్ల సరైన అవగాహన, నిజాయితీగా పోరాడే తత్వం కలిగిన సీనియర్ జర్నలిస్ట్, జర్నలిజంలో అపారా అనుభవశాలి, జర్నలిస్ట్ యూనియన్ లీడర్, దేశంలో జర్నలిస్ట్ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్న కే.శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియమించడం హర్షించదగిన విషయమని పూర్వ సీనియర్ జర్నలిస్ట్ కంకణాల రాజేశ్వర్ సోమవారం మీడియా ద్వారా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎం.హనుమంతరావు నియామక జీ.వో విడుదల చేశారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్ గా పని చేశారని అన్నారు. మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ ఈ పదవి వరించడం వారి పారదర్శకమైన వ్యవహారం, నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన కే శ్రీనివాస్ రెడ్డి సి.పి.ఐ పార్టీ సభ్యులు. సుదీర్ఘకాలం విశాలాంధ్ర పత్రిక ఎడిటర్ గా సేవలు అందించారు. ప్రస్తుతం ప్రజాపక్షం ఎడిటర్ గా ఉన్నారు. ప్ర




## మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలు సల్లగా ఉండాలి

- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు,విశాలభారతి,:**మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సల్లగా ఉండాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్ చెరు మండలం కర్దనూర్ గ్రామంలో నిర్వహించిన మల్లన్న స్వామి జాతరలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ... గ్రామాలలో నిర్వహించే జాతరలు ఉత్సవాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు గ్రామస్థుల మధ్య ఐక్యమత్యం వెల్లివిరుస్తుందని తెలిపారు. అనాదిగా వస్తున్న మన ఉత్సవాలను, జాతరాలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. మలన్నస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, కుమార్, శ్రీనివాస్, శివయ్య, విజయ్, రాజేష్, రాంప్రసాద్, భూపాల్, దుర్గయ్య, మౌళి, దుర్గ, వీరేష్, వెంకట్, విక్రమ్, సాయి, జాతర నిర్వాహకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను సత్కరించిన నాతరి స్వామి దంపతులు

**బెల్లంపల్లి, విశాల భారతి:**టి పి సి సి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి ఇంటికి తేనేటి విందుకి వచ్చిన బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ కి నాతరి స్వామి దంపతులు శాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమంల గురించి చర్చించారు. ముఖ్యంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము బుగ్గ ఆలయం రోడ్డు మరమ్మత్తుల గురించి చర్చించి.. అతి తొందరలో మహాశివరాత్రి ఉన్నందున భక్తులకు ఇబ్బంది కాకుండా బుగ్గ రోడ్డు కోసం ఫారెస్ట్ పర్మిషన్ తీసుకుని పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామ్ చందర్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.వి ప్రతాప్ , బెల్లంపల్లి టౌన్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య , తదితరులు పాల్గొన్నారు.




## శ్రీనివాస్ ను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

**రామన్నపేట, విశాలభారతి:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సూర్య ప్రభంజనం ఎడిటర్ ఏటెల్లి శ్రీనివాస్ ను స్థానిక నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సోమవారం ఆయన నివాసానికి చేరుకొని శ్రీనివాస్ పరామర్శించి ప్రస్తుత ఆరోగ్యవివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్,పున్న జగన్మోహన్, మందడి రవీందర్ రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేశం, ఎంపీటీసీలు ఎండి రెహాన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి అక్రమ్, గొలుసుల ప్రసాద్, తదితరులు ఉన్నారు



## సొసైటీల బలోపేతానికి కృషి


- నియోజక వర్గాల వారీగా సమావేశాల నిర్వహణ
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో మత్స్యకారుల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో మత్స్య శాఖ అధికారి రూపేందర్ సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య కారులకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంక్ రుణాలు మంజూరుకు సంఘ ప్రతినిధులు, బ్యాంక్ అధికారులను సమన్వయం చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులను మత్స్య శాఖకు బదలాయింపు చేయడం వలన అన్ని జి.పి.లకు ఎక్కడకూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని జి.పి.లకు ఉత్తర్వులు జారీ చేయాలనీ సూచించారు. సొసైటీ చెరువులు ఎండిపోయిన రకం (లీజు) నిబంధనల మేరకు మాఫీ చేయుటకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని నియోజక వర్గాల్లో మత్స్య కారుల సొసైటీల బలోపేతానికి అలాగే సమస్యల పరిష్కారానికి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్కడకూడా చెరువులు కబ్జాలు కాకుండా ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో జిల్లా మత్స్య పరిశ్రమ సహకార సంఘాల అధ్యక్షుడు భైరబోయిన శ్రీను, డైరెక్టర్లు యామినీ, వీరయ్య, కాకీ సీతారాం,పిట్టల నగేష్, ఆకులరాజేష్, దువ్వ భూషయ్య,రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.




## కార్మికుల వెతలు తీర్చండి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**గ్రామపంచాయతీ సిబ్బందికి నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని 5లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా అలువాల రవి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కు ముఖ్యఅతిథిగా గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ హాజరై మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వేతనాలు ఇవ్వకుండా కార్మికులను పస్తులు ఉంచుతుంది అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ పేరుతో కార్మికులకు కేవలం మూడు నాలుగు ఐదు వేల వేతనం మాత్రమే ఇస్తున్న అవి సకాలంలో ఇవ్వని కారణంగా వారి కుటుంబాల పరిస్థితి ఇబ్బందిగా మారిందన్నారు. పంచాయతీ కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారని దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వమే అని అన్నారు. మంత్రి సీతక్క తక్షణం నిధులు విడుదల చేసి వేతనాలు చెల్లించకపోతే హైదరాబాద్ ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు గ్రామపంచాయతీ కార్మికులు మరణిస్తే ఇన్సూరెన్స్ పథకం అమలు చేయకుండా కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు అని అన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులందరికీ 18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో 558 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 6030 మందికి ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన కార్మికుల మీద రాష్ట్ర ప్రభుత్వం వివక్ష పాటిస్తున్నదని వేతనాల విడుదలనే నిరూపించింది అన్నారు. మార్చి 5వ తేదీ లోపు వేతనాలు కార్మికుల ఖాతాలో వేయకపోతే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, శేఖర్, బుగ్గరాములు యూనియన్ నాయకులు అశోక్, జయమ్మ, భారతమ్మ, సుకునమ్మ, కారోబార్ యాదయ్య, సత్యనారాయణ, నరేష్, అబ్బయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## చెరువు కట్ట మరమ్మతులు చేయండి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉమారఖాన్ గూడ చెరువు కట్టకు మరమ్మత్తు లు చేయాలని కోరుతూ కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సాగునీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ ఉప కార్య నిర్వహణ ఇంజనీర్ ఇబ్రహీంపట్నం గుండెమోని ఉషారాణి కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరాడి శ్రీలత అనిల్ కుమార్ మాట్లాడుతూ గత 2020లో అకాల వర్షాలకు ఉమార్ ఖాన్ గూడ చెరువు తెగిపోయి చెరువు కింద భాగంలో ఉన్న మిగతా ఐదు గ్రామాల చెరువులు కూడా తెగిపోవడం జరిగిందని ఈరోజు వరకు కూడా ఎలాంటి మరమ్మత్తులు నిర్వహించ లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రానున్న వర్షాకాలం లోపు చెరువు కట్టలను నిర్మాణం చేయాలని భవిష్యత్తులో తెగిపోకుండా భారీ వర్షాలను తట్టుకునే విధంగా పునర్నిర్మానం చేయాలని కోరారు. భవిష్యత్ తరాలు బాగుండాలంటే జల సంరక్షణ ఎంతో అవసరమని జల సంరక్షణ తోటే మానవ ప్రకృతి జీవధారమైన ప్రాణం ఉన్న ప్రతి జీవి కాపాడబడుతుందని పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా తెగిపోయిన చెరువులను కట్టడాల ద్వారా పునః నిర్మించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అని తెలిపారు. డి ఈ సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు, కోహెడ మాజీ సర్పంచ్ సానెం అర్జున్ గౌడ్, ఓబీసీ మోర్చా మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్, వేణు రెడ్డి, శివకుమార్, దార వెంకటేష్, పండుగల రాము, వైభవ్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన దొంత సుధాకర్

**సైదాపూర్, విశాల భారతి:**సైదాపూర్ మండల కేంద్రంలో వెన్కెపెల్లి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ గ్రాంట్ ద్వారా మంజూరైన ఇరవై లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జంపాల సంతోష్, ప్రత్యేక అధికారి విజయేందర్ రావు, ఏఈ యాదగిరి ప్రజలు పాల్గొన్నారు.




## ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి

**జూలకంటి రంగారెడ్డి డిమాండ్**

**సూర్యాపేట, విశాలభారతి**: మూసి ఆయకట్టు పరిధిలోని రైతాంగానికి నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మూసీ ప్రాజెక్ట్ ఎస్.ఇ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమిర్యాలగూడ మండలంలోని ఆలగడప, రాయినిపాలెం ,ముల్కల కాల్వ మూసి ఆయకట్టు పరిధిలోని తక్కెళ్ళపాడు,ఉట్లపల్లి,కాల్వ పల్లి తండా,కాల్వపల్లి, సుబ్బారెడ్డిగూడెం,ఆలగడప రాయని పాలెం,జాలువాయి తండా,ముల్కాళా కాల్వ గ్రామాల రైతులు మూసి కాలువ 3000 ఎకరాల వరకు పంట పొలాలు సాగు చేశారని అన్నారు. మూసి నీటి మీదనే ఆధారపడి ఉండటంతో నీళ్లు రాక భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు బావులు ఎండిపోవడంతో పొట్ట దశలో ఉన్న వరి పంట ఎండిపోతుందన్నారు. మూసి ప్రాజెక్టు ద్వారా వారం రోజులపాటు నీరు విడుదల చేస్తే రైతాంగం వేసిన పంట చేతికి వస్తుందన్నారు. అలాగే సూర్యాపేట మిర్యాలగూడ మూసి ఆయకట్టు గ్రామాలలోని పశువులకు కూడా వేసవికాలం సమీపిస్తుండడంతో నీరు లభ్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు,రైతు సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా విపుల్ జన్మదిన వేడుకలు

**చిట్యాల, విశాలభారతి:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ కుమార్ జన్మదిన వేడుకలని వెలిమినేడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిమినేడు లోని హనుమాన్ దేవస్థానంలో వెలిమినేడు కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వేముల విపుల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, కాటం సత్తయ్య, ఏనుగు పద్మా రెడ్డి, కర్ధూరి మల్లారెడ్డి, దేశబోయిన మల్లేష్, అంశాల శ్రవణ్ కుమార్, వీరమల్ల మల్లేష్,ఆరూరి పాండు, మంకాల శ్రీను, దేవి రెడ్డి లింగారెడ్డి, కాటం గణేష్, అంతటి సాయి, బైకానీ స్వామి యాదవ్, దేశబోయిన లింగస్వామి, గోలి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



## పొదుపు చేయటం అలవాటు చేసుకోవాలి

- 2కే రన్ ను ప్రారంభించిన కలెక్టర్
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ,ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు.
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.

**సూర్యాపేట, విశాలభారతి :** పొదుపు చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు సోమవారం ఉదయం కొత్త బస్టాండ్ వద్ద 2కె రన్ ను లీడ్ బ్యాంకు మేనేజర్ చింతల బాపూజీ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి సద్దుల చెరువు వరకు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 26 నుండి మార్చి 2 వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తుందని తెలిపారు. పొదుపు ఆవశ్యకత గురించి తెలియజేస్తూ అలాగే సైబర్ క్రైమ్ ల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని పలు కార్యక్రమాలు చేపట్టనున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ వారంలో ప్రజలకు ఎక్కువగా సైబర్ క్రైమ్ లో పట్ల అవగాహనపరిచే విధంగా బ్యాంక్ అధికారులు పలు కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ మాట్లాడుతూ బ్యాంకులో గల పలు పథకాలను ,పొదుపు, గురించి తెలిపారు.2 కే రన్ లో సుమారుగా 450 మంది యువతీ యువకులు ఉద్యోగులు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



# గడ్డివాముకు నిప్పు పెట్టిన దుండగులు

**మరిపెడ, విశాలభారతి:** గుర్తుతెలియని దుండగులు నిప్పంటించటంతో గడ్డివాము దగ్ధమైంది. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బావోజీగూడెం గ్రామపంచాయతీ, బోజ్యతండా లో ఆదివారం రాత్రి జరిగింది. బాధితుడు, తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోజ్యతండాకు చెందిన గుగులోత్ బోజ్య వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే తన పశువుల కోసం కొట్టం వద్ద 500మోపుల గడ్డి మోపు చేసి పెట్టాడు. బాధితుడు సుమారు లక్ష రూపాయలు నష్టం జరిగిందని ఆరోపిస్తున్నారు. కాగా కొంతమంది గుర్తుతెలియని దుండగులు గడ్డివాముకి నిప్పుపెట్టడంతో గడ్డివాము పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక శాఖకు తెలపటంతో వచ్చి మంటలార్పారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.



# గ్రామాన్ని సందర్శించిన ఎంపీఓ

**పినపాక, విశాలభారతి :** పినపాక మండలం ఉప్పాక గ్రామపంచాయతీ పరిధిలో గల వలస ఆదివాసి గ్రామం అయిన ఎర్రగుంటలో సోమ వారం నాడు ఎంపీఓ వెంకటేశ్వరరావు పర్యటించారు. వలస ఆదివాసీలను అడిగి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. ఆ గ్రామంలో ఆదివాసీలు ఆయనకు తాగునీటి సమస్యను, గ్రామంలో గల పాఠశాలలో గల సమస్యను గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలో ఉన్న రెండు బోర్వెల్ లు పూర్తిగా నీరు రావడంలేదని తెలియజేశారు. ఆ ప్రదేశాన్ని సందర్శించిన ఎంపీఓ ఫ్లషింగ్ చేస్తే నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే ఓపెన్ బోర్ ఉంటే దానిని పరిశీలించారు. రెండు రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ఆయన వారికి తెలియజేశారు. అనంతరం అక్కడ గ్రామంలో నిర్వహిస్తున్న పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. గ్రామంలో అంగన్వాడి పాఠశాల అందుబాటులో లేకపోవడంతో ఉప్పాడ గ్రామం వచ్చి పోవడం ఇబ్బందిగా ఉందని ఆయనకు గిరిజనులు తెలియజేశారు. సంబంధిత అంగన్వాడీ సిబ్బందితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు. తన పరిధిలో ఉన్న ప్రతి సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని తెలియజేశారు. గ్రామంలో ఇతర సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకు వస్తే తన పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరిస్తారని వారికి తెలిపారు. ప్రతిరోజు గ్రామంలో బ్లీచింగ్ పనులు సైతం చేయాలని సెక్రెటరీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు అశోక్, కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం

- స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన యస్.పి చందనా దీప్తి

**చిట్యాల, విశాలభారతి**: క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక ఆనందం కలుగుతుందని నల్లగొండ జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపీఎస్ అన్నారు. చిట్యాల పట్టణం గ్రీన్ గ్రో పాఠశాలలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్ కి ముఖ్య అతిథిగా యస్.పి చండనా దీప్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా యస్.పి కి పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ ద్వారా గెస్ట్ రిసీవింగ్ తీసుకొని జ్యోతి ప్రజ్వలన చేసిన యస్.పి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి యస్.పి మాట్లాడుతూ ఆటలు ఆడడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని గెలుపు ఓటములు సర్వ సాధారణమని ఓడిపోయిన వారు బాధ పడకుండా ధైర్యంగా ఉండాలని చెప్పారు. గెలుపు ఓటమిని సమానంగా స్వీకరించినప్పుడే క్రీడల్లో మరింత రాణించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి చిట్యాల ఎంఈవో,ఎస్ఐ సైదాబాబు, పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, నారాయణపూర్ బ్రాంచ్ డైరెక్టర్ జి మురళి,ఏవో పోల గోవర్ధన్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి బిర్రు తిరుమలేష్, ట్రైనర్స్, అభినవ్, ధర్మేంద్ర, కోటి, జులి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బస్సుయాత్ర విజయవంతం చేయండి

- బొబ్బ భాగ్య రెడ్డి

**నేరేడుచర్ల, విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తెలంగాణ లో నిర్వహిస్తున్న విజయ సంకల్ప బస్సు యాత్ర హుజూర్నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ అంబళ్ళ నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు మండలాల పరిధిలో జరిగిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర నాయకులు చల్లా శ్రీలత రెడ్డి పాల్గొన్నారు. బొబ్బా భాగ్య రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 29 న హుజూర్నగర్ నియోజకవర్గంలోకి విజయ సంకల్ప యాత్ర వస్తుందని నేరేడుచర్ల మండలం నుండి ప్రారంభం అయ్యి గరిడేపల్లి మీదుగా హుజూర్ నగర్ వరకు బస్సు యాత్ర కొనసాగుతున్నదని, విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తూరు వెంకటేశ్వర్లు, పార్లమెంటు విస్తారక్ సతీష్ , నేరేడుచర్ల మండల పట్టణ అధ్యక్షులు పార్తనబోయిన విజయ్ కుమార్, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, పాలకవీడు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రతీక్ ఫౌండేషన్ అధ్వర్యంలో జాబ్ మేళా

- ఎం జి యూనివర్సిటీ ని అభివృద్ధి చేస్తా - మంత్రి
- జాబ్ మేళాని ప్రారంభించిన మంత్రి వెంకట్ రెడ్డి




**నల్లగొండ, విశాలభారతి:** నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్మెంట్ స్కిల్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ మెగా జాబ్ మేళాకు ఇప్పటివరకు 12 వేల మంది యువతీ ,యువకులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మొత్తం 127 కంపెనీలు 12,733 ఉద్యోగాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళాను నిర్వహించారన్నారు. యువత ఎంప్లాయ్ గానే కాకుండా ఎంప్లాయ్ క్రియేటర్ గా ఎదగాలని అన్నారు. చదువుకుంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. తల్లిదండ్రులకు భారం కాకుండా ఉండాలంటే ఉద్యోగం సాధించి పేదరికం నుంచి బయటపడాలన్నారు. నా కూతురు కూడా జాబ్ సంపాదించుకున్న తర్వాత మరో 150 మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెల వివిధ కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎంజి యూనివర్సిటీలో ఖాళీల భర్తీ సీఎం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో ఖాళీలన్నింటిని భర్తీ చేయడం జరుగుతుందని, యూనివర్సిటీ అభివృద్ధి గూర్చిసీఎం దృష్టికి తీసుకువెళ్లి ఇప్పటికే రూ.100 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతీ, యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను పొందాలిపెరుగుతున్న నిరుద్యోగాన్ని తగ్గించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఇక్కడ జాబ్ మేళాను నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ హరి చందన ఎంతో చొరవ తీసుకున్నారని జాబ్ మేళాలో ఎన్నో పెద్ద పెద్ద కంపెనీలు పాల్గొన్నాయి. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తూనే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే నా లక్ష్యంగా పెట్టుకున్నాను. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపిఎస్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస్, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**చిట్యాల, విశాలభారతి**: మండలం సుంకేనపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్ గా ప్రణీత, డీఈవో గా అన్వేష్, హెచ్.ఎం గా సూర్యతేజ, ఎంపిడిఓ గా రితిక లు వ్యవహరించి తోటి విద్యార్థులకి పాఠాలు బోధించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం చంద్రయ్య, ఉపాధ్యాయులు ఎన్.శాంతకుమారి, జి శ్రావణి, రాధిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బినామీలపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు

- సానుకూలంగా స్పందించిన ప్రియాంక

**భద్రాచలం, విశాలభారతి**: ప్రభుత్వ నిబంధనలను పాటించకుండ ఇష్టానుసారంగా మద్యం వ్యాపారం చేస్తున్నారని టెండర్ లైసెన్స్ దారులు మద్యం వ్యాపారం చేయకుండా బడా వ్యాపారస్తులు బినామీలుగా ఉండి ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని తమ చట్టాలను వాళ్ళ వ్యాపారానికి వినియోగిస్తూ మద్యం దందాను భద్రాచలం డివిజన్లో నడిపిస్తున్నారని దీనివల్ల ఆదివాసులకు ఆర్థిక నష్టం జరుగుతుందని మహాజన సమితి ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా బెల్ట్ షాపులను. ఏర్పాటు చేసుకుని ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని ప్రతి పాన్ షాప్ కిరాణా షాపులలో మద్యాన్ని అమ్ముతూ కాలనీలలో గొడవలకు గ్యాంగుల కొట్లాటలకు మహిళల పట్ల హింసాత్మకమైన చర్యలకు బెల్ట్ షాపులు కారణమని అలాగే భద్రాచలం పుణ్యక్షేత్రంలో భక్తులకు ఆటంకంగా ఈమద్యం బెల్ట్ షాపులు ఉన్నాయని ఆమె జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా కి ఫిర్యాదు చేశారు.




# విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- టిపిటి ఎఫ్ రాష్ట్ర నాయకులు కోటయ్య

**కోదాడ, విశాలభారతి**: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ నూతన విద్యా విధానం 2020ను రద్దు చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు పొనుగోటి కోటయ్య అన్నారు. కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో సోమవారం పిడిఎస్యు జిల్లా జనరల్ బాడీలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పోల్లేబోయిన కిరణ్ కుమార్ అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథిగా పి కోటయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యా విధానంలోకి మతతత్వాన్ని పెంచి పోషించడం కోసం నూతన జాతీయ విద్యా విధానం 2020ను తీసుకువచ్చి విద్యార్థుల మెదడులో మూఢనమ్మకాలను చొప్పించడానికి ప్రయత్నం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో స్వతంత్ర సమరయోధుల పాఠ్యాంశాలను తీసివేసి మతోన్మాదుల, బ్రిటిష్ తొత్తుల చరిత్రలను తీసుకువచ్చి విద్యార్థులను పెడదోవలోకి పట్టిస్తున్నారని వారన్నారు. విద్యార్థులు శాస్త్రీయ పద్ధతిలో ఆలోచించి సమసమాజ స్థాపన కోసం పనిచేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్రావు, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పిడిఎస్యు జిల్లా నాయకులు సింహాద్రి, భరత్, రహీం, ఉదయ్, వేణు, ప్రవీణ్, నాగరాజు, కామల్ల శ్రీను, వక్కవంతుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



# పెండింగ్ బిల్లులను చెల్లించాలి

- కెవిపిఎస్ నేత జిన్నా లచ్చయ్య

**మరిపెడ, విశాలభారతి:** మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల పెండింగ్ బిల్లు ల ను వెంటనే చెల్లించాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అబ్బాయి పాలెం గ్రామంలో కొమ్ముకుంట రాళ్ల దగ్గర జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడగా గత సంవత్సరం చేసిన పనులకు బిల్లులు రాలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారనీ లచ్చయ్య పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి కూలీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గత బడ్జెట్ లో 80 వేలకోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం బడ్జెట్ లో కేవలం 60 వేల కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఉపాధి కూలీలకు రావలసిన బిల్లులను సకాలంలో చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందని కేంద్ర ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. అంతేగాక మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న కూలీలు ఇప్పటికే పనులు లేకుండా నష్టపోగ, గ్రామీణ ప్రాంత కూలీలకు రావలసిన నిధులను వారికి రాకుండా దారి మళ్లిస్తుందని ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా 200 రోజుకు పని దినాలు పెంచాలని, రోజుకు 267 దినసరి కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బి సంధ్య, అర్ శోభారాణి, కౌసల్య, ఊరుకొండ వెంకన్న, అలవాల సీతారాములు, జినక కృష్ణమూర్తి, సువార్త, కత్తుల మహేష్ ఎల్లమ్మ, కోల మన్సూర్, తోపాటు వందలాది మంది కూలీలు పాల్గొన్నారు.



# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**శాలిగౌరారం, విశాలభారతి**: గ్రామ దేవతల పండుగలు భక్తి భావాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం శాలిగౌరారం తిరుమలరాయినిగూడెంలోని శ్రీ గంగ దేవమ్మ ఆలయంలో జరుగుతున్న శివ గంగ పంచమ బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే మందుల సామేలు ప్రత్యేక పూజలు చేశారు. బోనం ఎత్తుకొని ప్రదర్శన చేశారు. ఆలయ కమిటి 10వేలరూపాయల విరాళం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవతల పండుగలతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండపల్లి కొమురయ్య, మాధగోని అంజయ్య , వేముల గోపీనాథ్ , ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పెంబళ్ల బిక్షం, చీమల మల్లయ్య,ఉపాధ్యక్షులు సింగరి రాములు పాల్గొన్నారు.



# డబ్ల్యూటీవో నుండి బయటికి రావాలి

**కోదాడ, విశాలభారతి:** వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీవో) నుండి భారత్ బయటికి రావాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) పిలుపులో భాగంగా కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్ లో డబ్ల్యూటీవో నుండి భారత్ బయటికి రావాలని డిమాండ్ చేస్తూ వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు అబుదాబిలో డబ్ల్యూటీవో సదస్సు ప్రారంభం కానున నేపథ్యంలో దేశవ్యాప్తంగా క్విట్ ఇండియా డేగా పాటిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సిఐటియు పట్టణ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# వాంబే కాలనీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, విశాలభారతి:**ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వాంబే కాలనీలో డ్రైనేజీ లైన్ సమస్యగా ఉందని కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా సోమవారం కార్పొరేటర్ వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ తో కలిసి వాంబే కాలనీలో పర్యటించి పాదయాత్ర చేస్తూ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వాంబే కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. వాంబే కాలనీకి ఇప్పటికే నూట అరవై మీటర్ల డ్రైనేజీ లైన్ అమలైందని, నిర్మాణ పనులు అతి త్వరలో మొదలుపెడతారని అన్నారు. ఈ నూట అరవై మీటర్ల కాకుండా కాలనీకి ఇంకా ఎంత మేరకు డ్రైనేజీ లైన్ అవసరం పడుతుందో ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు పాండుగౌడ్, వెంకటేష్, వేణు గోపాల్, నరసింహ, వేణు, శ్రీకాంత్, ముస్తఫా, రమణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి నృసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి

■ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,నవీన్ మిట్టల్.





**విశాల భారతి,కీసర :** సోమవారం చిర్యల్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయ అవరణలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేయనున్న శ్రీ శ్రీ శ్రీ గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐ టి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోట కూర జంగయ్య యాదవ్.పూర్ణ కుంబంతో మంత్రి శ్రీధర్ బాబుకి ఘనంగా స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మి నారాయణ. శ్రీ లక్ష్మి నృసంహ స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు,నవీన మిట్టల్ దంపతులు.ఆలయ మహా మండపంలో స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వామి వారి చిత్ర పటం అందజేసిన ఆలయ చైర్మన్ లక్ష్మి నారాయణ.అనంతరం శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టకార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గణపతి హోమం గోపూజ కార్యక్రమంలో పాల్గొన్నా మంత్రి.ఆలయం పరిసర ప్రాంతాలను ఆలయ చైర్మన్ తో కలిసి తిరిగి సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మళ్ళారపు ఇందిరా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శివలింగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జోక్యం తక్కువగా ఉండే సమాజాన్ని

# సృష్టించడమే లక్ష్యం: మోదీ

ఢిల్లీలోని భారత మండపం వేదికగా దేశంలోని అతి పెద్ద టెక్స్‌టైల్స్2024 ఈవెంట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ వేడుకకు సుమారు 100 దేశాల నుంచి మూడు వేలకు పైగా కొనుగోలుదారులు, ఎగ్జిహబిటర్లు, అలాగే 40 వేల మంది వాణిజ్య సందర్శకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్స్‌టైల్స్ రంగం భవిష్యత్తులో దేశ అభివృద్ధికి కీలకంగా మారిందని పేర్కొన్నారు.






# దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన నాయకుడు మోదీ..

■ విజయ సంకల్ప యాత్రలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

**కూకట్ పల్లి, విశాలభారతి :**విజయ సంకల్ప యాత్రలో భాగంగా చిత్తరామ్మ దేవాలయ ప్రాంతంలో వేయిలాది మందితో జన సంద్రంగా మారింది. దేశం కోసం మోడీ, మోడీ గెలుపు కోసమే మనం అంటూ.. మరో సారి మోడీ సర్కార్ అనే నినాదాలతో మూసాపేట్ సర్కిల్ మారుమోగింది. ఈ విజయసంకల్ప యాత్రకు ముఖ్య అతిథులుగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జాతీయ నాయకులు పి మురలీధర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలిపిన నాయకులు మన ప్రధాని మోడీ అని, బీజేపీ అధికారం చెప్పట్టిన కానుండి ప్రజలంతా సుఖ శాంతులతో జీవిస్తున్నారని, గత కాంగ్రెస్ దుర్మార్గ పాలనలో ఉగ్రవాదుల బాంబు దాడులలో అనేక మంది ప్రాణాలు విడిచారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ కాంగ్రెస్ హయాంలో చిన్నపిల్లలు వేసుకునే డైపర్ల నుండి అంతర్జాతీయ కంపెనీలలో తయారయ్యే వస్తువుల వరకు ప్రతి దాంట్లో స్కాములు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని దూషించారు. 2జి స్కాం 3జి స్కామ్ ఇలా చెప్పుకుంటూ పోతే అది కాంగ్రెస్ పార్టీ కాదని స్కాంరేస్ పార్టీ అవుతుందని వారు హేళన చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తు లేని పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రజలను బానిసలుగా చూసిన సంఘటనలను అనేకమని గుర్తు చేశారు, అవినీతి లేని ఎలాంటి మచ్చలేని నిస్వార్ధంగా పరిపాలిస్తున్న మన మోడీ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వారికి వెన్నుదండి ఉండి అభ్యర్థి ఎవరైనాప్పటికీ మన మల్కాజ్గిరి నియోజకవర్గంలో బిజెపిని గెలిపించాలని వారు ప్రజలకు విన్నవించారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు పిట్టల మనోహర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, సూర్యా రావు, బిజెపి సీనియర్ నాయకులు తుము శైలేష్, బిజెపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# వెల్డింగ్ కార్మికుడు చంద్రశేఖర్ కి నష్టపరిహారం అందజేత

■ బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

**కూకట్ పల్లి, విశాలభారతి:**కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ ఇండస్ట్రీ ఏరియాలో ప్రభు ఏజెన్సీ కాంట్రాక్టర్, సర్వేశ్వరరావు వద్ద, పనిచేస్తున్న చంద్రశేఖర్ వెల్డింగ్ కార్మికుడు బాలానగర్ వసంత టూల్స్ కంపెనీలో రోజువారి పనిలో భాగంగా షెడ్డు వద్ద పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడం జరిగింది. ఆ చంద్రశేఖర్ అనే కార్మికునికి రెండు చేతులకు గాయాలు కావడంతో వెంటనే అక్కడ పనిచేసే తోటి కార్మికులు అతన్ని హాస్పిటల్లో చేర్పించారు. ప్రభు ఏజెన్సీ కాంట్రాక్టర్ సర్వేశ్వరరావు ఆ కార్మికునికి ఆసుపత్రి చికిత్స రెండు లక్షల రూ. 60 వేల రూపాయలతో వైద్యం చేయించారు. చంద్రశేఖర్ బాధితునికి గాను కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ప్రభు ఏజెన్సీ కాంట్రాక్టర్ సర్వేశ్వరరావు తో మాట్లాడి బెడ్ రెస్ట్ మరియు కుటుంబ ఖర్చులకు చంద్రశేఖర్ కి లక్ష డెబ్బై వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. కార్మికుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ నాకు మాకుటుంబ సభ్యులకు రోజువారి ఖర్చులకు డబ్బులు ఇప్పించిన రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, సుదర్శన్, జగన్, ప్రేమ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## మసాలాలతో క్యాన్సర్‌కు మందు..

# మద్రాస్ ఐఐటీ ఘనత

**ఢిల్లీ, విశాల భారతి:**

కోవిడ్ ప్రపంచాన్ని రెండేళ్ళు మాత్రమే భయపెట్టింది కానీ క్యాన్సర్ భూతం మాత్రం కొనేళ్ళుగా భయపెడుతూనే ఉంది. దీని గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఆదంఒళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం గుండెపోటు తర్వాత అత్యధిక మరణాలు క్యాన్సర్‌వే అవుతున్నాయి. దీనికి పురుషులు, మహిళలూ తేడా లేకుండా అందరూ బలయిపోతున్నారు. మళ్ళీ ఇందులో రకరకాల క్యాన్సర్లు కూడా ఉన్నాయి. మహిళలకు అయితే గర్భాశయ, రొమ్ము క్యాన్సర్లు వస్తుంటే…మగవారు మాత్రం ప్రొస్టేట్ క్యాన్సర్ బారిన పడుతున్నారు.

**క్యాన్సర్ మందు కనుగొన్న భారత శాస్త్రవేత్తలు..**

కేన్సర్‌కు ఇప్పటి వరకు ప్రత్యేక మందు లేదు, చికిత్స అంతకంటే లేదు. చాలా కొద్ది మంది మాత్రమే ఈ మహమ్మారి బారి నుంచి బయటపడగలుగుతున్నారు. అది కూడా బాగా డబ్బులుండి…హైఫై వైద్యం చేయించుకోగలిగిన వారు అయితేనే. సామాన్య జనాలు అయితే ఈ రోగం తో ప్రాణాలు పోగొట్టుకోవలసిందే. అయితే ఈ వ్యాధికి భారత శాస్త్రవేత్తలు చెక్ పెట్టనున్నారు. మసాలా దినుసులతో క్యాన్సర్‌ను ఎదర్కోవచ్చునని నిరూపించారు. దీని మీద చేసిన ప్రయోగాల్లో సక్సెస్ అయ్యారు. మసాలాలతో తయారు చేసిన మందులను వాడితే క్యాన్సర్ తగ్గుతుందని చెబుతున్నారు. 2028 నుంచి ఈ మందును మార్కెట్లోకి తీసుకువస్తామని అంటున్నారు. భారతీయ మసాలతో తయారు చేసిన నానో మందులకు క్యాన్సర్‌ను ఎదుర్కొనే శక్తి ఉందని చెబుతున్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము, పేగు, గర్భాశయ ముఖద్వారం, థైరాయిడ్, గొంతు కేన్సర్లపై ఇది ప్రభావం చూపుతుందని వివరించారు.

**మద్రాస్ ఐఐటీకి పేటెంట్…**

ఇప్పుడు కూడా క్యాన్సర్ కోసం కొన్ని మందులున్నాయి. ముందే చెప్పుకున్నాట్టు వీటి ప్రబావం చాలా తక్కువ. అది కూడా మొదటి స్టేజ్‌లో వాడితే ఫలితం ఉంటుంది. అదీకాక ఈ మందులతో క్యాన్సర్ కణాలతో పాటూ శరీరంలో ఉండే ఆరోగ్యకరమైన కణాలు కూడా దెబ్బతింటున్నాయి. కానీ ఇప్పుడు మసాలా దినుసలతో తయారు చేసే ఔషధం ఆరోగ్య కణాల జోలికి వెళ్ళదు. వాటికి ఎటువంటి హాని కలిగించదు. ఈ మందులు జంతువుల మీద ప్రయోగించగా అవి సక్సెస్ అయ్యాయి. ఈ మందుల పేటెంట్ మద్రాస్ ఐఐటీ పొందింఇది. వీటి ధర, తయారీలాంటి అంశాలమీద ఐఐటీ కసరత్తులు చేస్తోంది. త్వరలోనే వీటిని మనుషుల మీద క్లినికల్ ట్రయల్స్ వేయనున్నారు.

## మహారాష్ట్రలో రిజర్వేషన్ మంటలు..

# బస్సును తగలబెట్టిన ఆందోళనకారులు

**ఢిల్లీ, విశాల భారతి:**


మహారాష్ట్రలో మళ్లీ రిజర్వేషన్‌కు సంబంధించిన వివాదాలు రాజుకున్నాయి. జల్నా జిల్లాలోని ఓ ఆర్టీసీ బస్సుకు ఆందోళనకారులు నిప్పంటించడం కలకలం రేపింది. మరాఠా ఆందోళనకారులు బస్సును తగులబెట్టినట్లు ఆరోపిస్తూ ఎంఎస్ఆర్టీసీ అంబాద్ డిపో మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో శాంతిభద్రతలను అదుపు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. జల్నాలోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. అటు ఎంఎస్ఆర్టీసీ కూడా స్థానికంగా బస్సు సేవలను ఆపేసింది.

జల్నాతో పాటు , ఛత్రపతి శంభాజీనగర్, బీడ్ జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇవి అమల్లో ఉంటాయి. అలాగే ముందుజాగ్రత్త చర్యగా ఈ మూడు జిల్లాల సరిహద్దులను కూడా మూసివేశారు. అంతర్వాలి సారథి గ్రామంలో ఆందోళన చేస్తున్న మరాఠా కోటా ఉద్యమనేత మనోజ్ జరంగే.. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఇంటికి ర్యాలీగా వెళ్తానని ప్రకటించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే ఈ ఆంక్షలు అమలు చేసినట్లు అధికారులు తెలిపారు.ఇదిలాఉండగా.. ఫిబ్రవరిలో మహారాష్ట్ర అసెంబ్లీలో మరాఠా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టగా.. దీనికి ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. దీని ప్రకారం చూసుకుంటే మరాఠాలకు 50 శాతం పరిమితిని మించి అదనంగా 10 శాతం రిజర్వేషన్లను కల్పించనున్నారు. ఫిబ్రవరి 20న అసెంబ్లీలో కోటా బిల్లు ఆమోదం పొందిన అనంతరం.. మనోజ్ జరంగే పాటిల్ దీక్షను ఆపలేదు. అంతేకాదు ఈ ఆర్డినెన్స్ నోటిఫికేషన్‌ను రెండ్రోజుల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 24న రాష్ట్రంలో మరో ఉద్యమం మొదలైంది. అయితే మరాఠా కమ్యూనిటికి అందిస్తానన్న రిజర్వేషన్ సంతృప్తికరంగా లేదని మనోజ్ జరంగే అన్నారు. అలాగే కోటా బిల్లు ఆమోదం పొందిన తర్వాత తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని.. దీనివెనక డిప్యూటీ సీఎం ఫడ్నవీస్ ఉన్నారని.. ముంబయిలోని ఆయన ఇంటికి ర్యాలీగా వెళ్తానని జారంగే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ వ్యవహారంపై మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



# పల్లవి మోడల్ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**బోడుప్పల్ :విశాల భారతి:**బోడుప్పల్ లోని పల్లవిమోడల్ స్కూల్ లో శనివారము పాఠశాలలో ఉదయం ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ దినోత్సవం "సంస్కృతి" అనే పేరుతో అతిపెద్ద వేదిక పైన ఘనంగా జరిగింది.దీనికి ముఖ్య అతిథులుగా ప్రముఖ మనస్తత్వవేత్త,కెరీర్ కౌన్సెలర్, నడవడికలో మార్పుల మెళుకువల అధ్యాపకుడు సుధీర్ సంద్ర,పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి తనూజ విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.ఈ కార్యక్రమమును ముందుగా దీప ప్రజ్వలనంతో ప్రారంభించి,తదనంతరం అతిథులను సత్కరిస్తూ స్వాగతం పలికారు.తరువాత విద్యార్థులు విభాగాల వారిగా వివిధ రకాలైన చక్కని నృత్యాలను ప్రదర్శించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.ఈ కార్యక్రములో ప్రీ ప్రైమరీ విద్యా విభాగమును ముగించుకొని ప్రాథమిక విద్యలోకి అడుగిడుతున్న చిన్నారులను ఈ సందర్భముగా ప్రశంసాపత్రాలను ఇస్తూ సన్మానించారు.ప్రత్యేక ప్రతిభను కనబరిచిన ఉపాధ్యాయులను కూడా వేదిక పైన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథి సుధీర్ సంద్ర మాట్లాడుతూ విద్యార్థుల మనస్థత్వాలను బట్టి తల్లిదండ్రులు నడుచుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు.నూతన పద్ధతుల ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధికి ఎలా కృషి చేయాలో తెలియజేశారు.ఈ సందర్భముగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి తనూజ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు వారిలో దాగిఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తామని తెలియజేశారు.పాఠశాలలో ఆటపాటలు కూడా ఎంతో అవసరమని వాటివల్ల పిల్లలు శారీరకంగా,మానసికంగా బలపడుతారని వివరించారు.చిన్నారుల ప్రతిభను గుర్తించి వారి సృజనాత్మకతకు గుర్తుగా విజేతలకు బహుమతులను అందించారు.విద్యార్థి పెద్దలకు,తల్లిదండ్రులకు విధేయుడుగా నడుచుకున్న వారు ఉత్తమ విద్యార్థిగా రాణించగలరని తెలియజేశారు.



# అగ్రరాజ్యంలో తెలంగాణ యువకుడు మృతి!

**ఢిల్లీ, విశాల భారతి:**

విదేశాల్లో మంచి చదువు చదివి.. దానికి తగిన ఉద్యోగం పొంది.. కుటుంబానికి అండగా నిలవాలనుకున్నాడు. కానీ ఆ కలలు అన్నీ కల్లలుగానే మిగిలిపోయాయి. మృత్యువు అతనిని బ్రెయిన్ స్ట్రోక్ రూపంలో వెంటాడింది. స్నేహితులతో కలిసి ఆనందంగా భోజనం చేస్తున్న అతను ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో వారంతా విషాదంలో మునిగిపోయారు.

తెలంగాణ సికింద్రాబాద్ లోని తిరుమలగిరికి చెందిన రిటైర్డ్ ఆర్టీవో తులసీరాజన్ పెద్ద కుమారుడు బండా రుత్విక్ రాజన్ (30) రెండు సంవత్సరాల క్రితం ఉన్నత విద్యను అభ్యసించేందుకు అమెరికా వెళ్లాడు. టెక్సాస్ యూనివర్సిటీ లో ఇటీవల ఎంఎస్ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఉద్యోగ వేటలో ఉన్నాడు. అమెరికాలో స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. గురువారం రుత్విక్ స్నేహితులతో కలిసి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో స్నేహితులు అతనిని వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. రుత్విక్ బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా చనిపోయినట్లు వివరించారు.దీంతో ఈ విషయాన్ని రుత్విక్ ఫ్రెండ్స్ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో ఆ కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. బంగారు భవిష్యత్‌ని ఊహించుకుని విదేశాలకు వెళ్లిన కుమారుడు విగతజీవిగా మారి రావడంతో వారు కంటికి మింటికి ఏకధాటిగా ఏడుస్తున్నారు.

ఆదివారం రాత్రి రుత్విక్ మృతదేహం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంది. అక్కడ నుంచి కుటుంబ సభ్యులు సికింద్రాబాద్ కు తరలించారు. రుత్విక్ మృతదేహాన్ని చూసి రుత్విక్ తల్లిదండ్రులు గుండెలు విలసేలా విలపిస్తున్నారు.



# చిర్యాల్ గ్రామంలోని సర్వే నెంబర్ 101లో అక్రమ లే ఔట్

**విశాల భారతి,కీసర :**

చీర్యాల్ గ్రామంలోని సర్వే నెంబర్ 101 లో అక్రమ లే ఔట్ చేస్తున్నా బడ బాబులు.వివరాల్లోకి వెళ్తే చీర్యాల్ గ్రామంలో సర్వే నెంబరు 100,101 లో 36.00 ఎకరాల వ్యవసాయ భూమి ఉండేది.1984 లో మొత్తం 36.00 ఎకరాల భూమిలో అప్పటి పట్టా దారులు రఘురాం సురేష్ లు కలిసి లే ఔట్ చేసి ప్లాట్లు అమ్మరు.అప్పట్టి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు చేయడం జరిగింది.చిర్యల్ గ్రామంలోనీ సర్వే నెంబరు 100,101 భూమి మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలపడం జరిగింది.సర్వే నెంబరు 101లో 16.01 పదహారు ఎకరాల ఒక్క గుంట భూమి ఉండగా ఇట్టి భూమిలో ప్లాట్లు ఉన్నాయి అని విషయం తెలుసుకున్న అధికారులు.అట్టి ప్లాట్ల యజమానులకు అనగా సుమారు సగం 825 ఎనిమిది ఎకరాల ఇరవై ఐదు గంటల భూమిలో ఎన్ని ప్లాట్లు ఉన్నాయో అంత మంది ప్లాట్ల యజమానులకు నష్ట పరిహారం అందజేసిన అప్పటి ప్రభుత్వం.1984 లో మొత్తం 16.01 పదహారు ఎకరాల ఒక్క గుంట భూమిలో లే ఔట్ అయితే అదే భూమిలో కొత్తగా రెండు ఎకరాల భూమి ఎలా మిగిలింది.అదే భూమిలో మళ్ళీ రెండు ఎకరాల భూమిలో కొత్త లే ఔట్ ఎలా చేస్తున్నారు అని చిర్యల్ గ్రామంలో చర్చ జరుగుతుంది.తెలంగాణ రాష్ట్రం వచ్చాక తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయితీలో పంచాయితీ లే ఔట్లు చేయొద్దు అని కొత్త చట్టం తిసుకొంచింది.అయిన కొన్ని గ్రామ పంచాయితీల్లో అక్రమంగా పంచాయితీ లే ఔట్లు ఎలా చేస్తున్నారు అని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. చిర్యల్ గ్రామ పంచాయితీ కార్యదర్శి నారాయణని వివరణ కోరగా గత పది రోజుల క్రితం గ్రామంలో కొందరు అక్రమ పంచాయితీ లే ఔట్ చేస్తున్నారు అని విషయం మా దృష్టికి వచ్చింది అని అన్నారు.తెలిసిన వెంటనే అట్టి లే ఔట్ ను సంధర్శించి వెంటనే నోటీసులు కూడా ఇవడం జరిగిందనీ తెలిపారు.అట్టి లే ఔట్ స్థలంలో ప్లాట్ల రాళ్ళు కూడా పంచాయితీ సిబ్బందితో తొలగించడం జరిగింది అని అన్నారు.ఇట్టి విషయమును మ పంచాయితీ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది అని తెలిపారు.కానీ మకు సెలవు దినాలు ఉన్నది చూసుకొని అట్టి లే ఔట్ లో రోడ్డు పనులు చేస్తున్నారు అని తెలిసింది.గ్రామంలో ఎలాంటి అక్రమ పంచాయితీ లే ఔట్లు చేసిన ఉపేక్షించేది లేదు అని అన్నారు.





# ఆపరేషన్ వాలెంటైన్ విజువల్ ఫీస్ట్ లా వుంటుంది

**: పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి**

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ అవైటెడ్ ఎయిర్ ఫోర్స్ యాక్షనర్ 'ఆపరేషన్ వాలెంటైన్'. శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు. గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ (వకీల్ ఖాన్), నందకుమార్ అబ్బినేని సహ నిర్మాతలు. టీజర్, ట్రైలర్ ప్రమోషన్ కంటెంట్ ప్రేక్షకులను అద్భుతంగా ఆకట్టుకోవడంతో సినిమా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం మార్చి 1న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ మ్యాసివ్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించింది. పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారు ముఖ్య అతిధిగా హాజరైన ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారు మాట్లాడుతూ.. మా కుటుంబంలో ఎవరి ఈవెంట్ జరిగినా తమ ఇంట్లో వేడుకలా ఉరకలెత్తే ఉత్సాహంతో ముందుకు వచ్చి మమ్మల్ని ఉత్సాహపరిచే మా అభిమానులు శిరస్సువంచి నమస్కారిస్తున్నాను. నేను కొన్ని రోజుల క్రితం అమెరికాలో ఉన్నప్పుడు 'నీతో మాట్లాడాలి డాడీ' అంటూ వరుణ్ తేజ్ నుంచి మెసేజ్ వచ్చింది. వరుణ్ సాధారణంగా నాకు మెసేజ్‌లు పెట్టడు.. నేరుగా మాట్లాడతాడు. ఏమైందో అనుకున్నా. హైదరాబాద్ తిరిగొచ్చాక ఈ సినిమా, ఈవెంట్ గురించి చెప్పాడు. రియల్ హీరోలపై తీసిన చిత్రం గురించి మీరు చెబితే రీచ్ వేరేలా ఉంటుందన్నాడు. సరహద్దుల్లో ఉంటూ మనల్ని కాపాడే వారియర్స్ గురించి చెప్పడం నాకు దక్కిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. ఈ వేడుకకు రావడం గర్వంగా ఉంది. పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీర మరణం పొందారు.అది గుర్తొచ్చినప్పడల్లా మనసు హృదయవిదారకరంగా ఉంటుంది. ఆ దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళి అర్పించేలా.. దానికి కారణమైన శత్రువులపై ప్రతీకారం తీర్చుకునేందుకు మన భారత వైమానిక దళం చేసిన సాహసోపేతమైన యుద్ధమే ఈ సినిమా. ఫిబ్రవరి 14న ఈ సర్జికల్ స్ట్రయిక్స్ చోటు చేసుకుంది కాబట్టి సినిమా పరంగా పెట్టిన పేరు 'ఆపరేషన్ వాలెంటైన్'అని వరుణ్ చెప్పినప్పడు చాలా సెన్సిబుల్ గా వుందనిపించింది. తెలుగులో అవకాశాలు వుంటాయి, మంచి పారితోషికం ఉంటుందని, కమర్షియల్ డైరెక్టర్‌గా స్థిరపడిపోవచ్చనే ఉద్దేశంతో దర్శకుడు శక్తి ప్రతాప్ ఇక్కడకు రాలేదు. తన సొంత ఖర్చుతో దాదాపు ఐదు లక్షలు ఖర్చు చేసి సర్జికల్ స్ట్రైక్‌పై షార్ట్ ఫిల్మ్ తీశాడు. ఇండియన్ ఎయిర్స్ ఫోర్స్ అది చూసి ఆశ్చర్యపోయింది. ఈసారి సినిమా తీస్తే మరింత సమాచారం మేమిస్తామని అధికారులు ఆయన్ను ప్రోత్సాహించారు. వారు ఇచ్చిన సమాచారంతో ఈ కంటెంట్ ని అద్భుతంగా తీశాడు. సిద్ధు, సోనీ పిక్చర్స్ కలసి చాలా గ్రాండ్ గా ఈ సినిమాని నిర్మించారు. సినిమా అద్భుతంగా వచ్చిందని చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. ఇలాంటి సినిమాలు ఆడాలి. ముఖ్యంగా యూత్ చూడాలి. ఇలాంటి సినిమాలు చూస్తున్నప్పుడు దేశభక్తి ఉప్పొంగుతుంది. రియల్ హీరోస్ కి ఒక సెల్యూట్ గా ఈ సినిమా మనమందరం చూసి తీరాలి. ఈ చిత్రాన్ని 75 రోజుల్లో చిత్రీకరించారు. రిజనబుల్ బడ్జెట్‌లో ఇలాంటి విజువల్స్, రిచ్ నెస్ ఇవ్వడం ఆషామాషీ విషయం కాదు. ఆ విషయంలో సినిమా విడుదలకు ముందే దర్శకుడు శక్తి సక్సెస్ అయ్యారు. దీన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి. నవదీప్ మా కుటుంబ సభ్యుడిలాంటివాడు. రామ్ చరణ్ 'ధ్రువ' సినిమాలోని తన నటన నాకు ఇష్టం. ఇందులోనూ మంచి పాత్ర పోషించాడు. అభినవ్ ట్యాలెంటెడ్. సోషల్ మీడియాలో కనిపించే మీమ్స్‌లో తనే ఎక్కువగా కనిపిస్తాడు. చరణ్, వరుణ్.. ఇలా వీరంతా నన్ను చూస్తూ వేరే రంగంలోకి వెళ్లలేకపోయారని భావిస్తాను. చిన్నప్పటి నుంచి సినిమా వాతావరణంలో పెరిగారు. ఈ విషయంలో నేను అందరినీ ప్రోత్సహిస్తా. ఎందుకంటే చిత్ర పరిశ్రమను నేను గౌరవిస్తా. మనం ఎంతగా గౌరవిస్తే అంతగా మనల్ని అక్కున చేర్చుకుంటుందని బలంగా నమ్మా. అలాంటి ఇండస్ట్రీలోకి నా బిడ్డలొచ్చారంటే ఇంతకంటే కావాల్సిందేముంది. నన్ను స్ఫూర్తిగా తీసుకొని పరిశ్రమలోకి వచ్చారమో కానీ నటుడిగా వరుణ్ నన్ను ఎప్పుడూ ఫాలోకాలేదు. ముందు నుంచీ విభిన్న కథలు ఎంపిక చేసుకుంటూ వస్తున్నాడు. మా కుటుంబ హీరోల్లో ఎవరికీ రాని ఇలాంటి అవకాశాలు వరుణ్‌కు వచ్చాయి. తను అవకాశాన్ని క్రియేట్ చేసుకున్నాడు. ముకుంద, కంచె, గద్దలకొండ గణేష్, ఫిదా, తొలిప్రేమ ఇవన్నీ దేనికవే భిన్నమైన చిత్రాలు. అన్ని జోనర్స్ ని టచ్ చేస్తూ సక్సెస్ ఫుల్ గా ముందుకు వెళ్తున్నాడు. ఎయిర్ ఫోర్స్‌పై టాలీవుడ్‌లో తెరకెక్కిన తొలి చిత్రమిదే. ఈ చిత్రం ప్రేక్షకులకు కన్నుల పండగలా వుంటుంది. గతేడాది హాలీవుడ్ సినిమా 'టాప్‌గన్'లోని విజువల్స్ చూసి ఇలాంటిది మనం తీయగలమా? అనుకున్నా. ఇప్పుడు మన వాళ్ళు వరుణ్, సిద్దు, శక్తి వీరంతా 'ఆపరేషన్ వాలెంటైన్' అదే స్థాయిలో తీశారు. టాలెంట్ ఒకరి సొత్తు కాదు. మనం కూడా ఆ స్థాయిలో వున్నాం. సినిమాలో పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులందరికీ నా బెస్ట్ విషెష్. ఈ సినిమా గొప్ప విజువల్ ఎక్స్ పీరియన్స్. మార్చి 1న థియేటర్లలో చూసేందుకు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఈ సినిమాని విజయవంతం చేసి మన సైనికులకు సెల్యూట్ చేయాల్సిన బాధ్యత అందరిపై వుంది. జై హింద్'' అన్నారు.



# డింపుల్ గ్లామర్ బ్లాస్ట్..

డింపుల్ హయతి.. అందం, టాలెంట్ ఉన్నా టాలీవుడ్ లో పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోతోంది. చిన్నపాటి ఆఫర్స్ వస్తున్నా.. సక్సెస్ కాలేకపోతోంది. స్టార్ హీరో రవితేజతో ఖిలాడీ మూవీలో ఆడిపాడగా.. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. ఇటీవల నటించిన గోపీచంద్ రామబాణం కూడా ఫ్లాప్ అయింది. ఆ తర్వాత పర్సనల్ లైఫ్ లో పలు ఇబ్బందులు ఎదుర్కొంది. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది ఈ అమ్మడు. తన అందాలను అదిరిపోయేలా ఆరబోస్తూ ఉంటోంది. తన స్టైలిష్ పోజులతో నెట్టింట సెగలు పుట్టిస్తుంటోంది. ఓ రేంజ్ లో క్లీవేజ్ షో చేస్తూ ఇంటర్నెట్ ను షేక్ చేస్తోంది. ఘాటుగా లుక్స్ ఇస్తూ కుర్రకారు మతులు పోగొడుతుంటోంది. తన స్కిన్ షోను కుర్రకారును కవ్విస్తోంది. ఈ తెలుగు అందం.. ఎప్పటికప్పుడు పర్సనల్ విషయాలను ఫాలోవర్లతో షేర్ చేసుకుంటోంది. తాజాగా కొత్త ఫొటోలు షేర్ చేసింది డింపుల్ హయతి. బ్లాక్ కలర్ డిజైనర్ డ్రెస్ లో అందాలను ప్రదర్శిస్తోంది. నడుము అందాలను చూపిస్తూ డిఫరెంట్ యాంగిల్స్ లో పోజులిచ్చింది. ఫెయిర్ ప్లే అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం డింపుల్ కొత్త పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. డింపుల్ ఫొటోలకు నెటిజన్లు లైకుల కురిపిస్తున్నారు. టాలీవుడ్ మేకర్స్ మంచి బ్యూటీని మిస్ అవుతున్నారని కామెంట్లు పెడుతున్నారు. డింపుల్.. మీకు ఫిదా అని రచ్చ రచ్చ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడకు చెందిన డింపుల్ హయతి.. మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసింది. ఆ తర్వాత తన గ్లామర్ తో ఛాన్సులు దక్కించుకుంది. గల్ఫ్ మూవీతో హీరోయిన్ గా పరిచయమైంది. అభినేత్రి 2తో పాపులర్ అయింది. గద్దలకొండ గణేష్ మూవీలో డింపుల్ స్పెషల్ సాంగ్ చేసింది. ఆ పాటతో ఒక్కసారిగా సెన్సేషన్ గా మారిపోయింది. హిందీలో అత్రంగి రే సినిమా చేసింది. వీరమై వాగై సూడుమ్ తమిళ చిత్రంలో యాక్ట్ చేసింది. ఆ తర్వాత తెలుగులో ఖిలాడీ, రామబాణం మూవీల్లో నటించినా.. ఆ సినిమాలు పెద్దగా ఆడలేదు. ప్రస్తుతం డింపుల్ హయతి.. కమల్ హాసన్ నటించిన ఇండియన్ మూవీలో స్పెషల్ సాంగ్ చేస్తుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఆ మూవీతో పాటు మరో రెండు సినిమాల్లో కూడా ఐటెం సాంగ్ కు చిందులేయనుందని తెలుస్తోంది. మరి వీటిలో నిజమెంత చూడాలి.



# 'ఓం భీమ్ బుష్' లాంటి సినిమా ఇప్పటివరకూ ఎవరూ తీయలేదు

**: టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో శ్రీవిష్ణు**

బ్యాంగ్ బ్రదర్స్ శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన 'ఓం భీమ్ బుష్' అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ప్రీలుక్ గ్లింప్స్ , ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో నవ్వులు పూయించారు. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. ఇప్పుడు బ్యాంగ్ బ్రదర్స్ ఎంటర్ టైమెంట్ వరల్డ్ ని ప్రజెంట్ చేస్తూ టీజర్ గ్రాండ్ గా లాంచ్ చేశారు. టీజర్ లాంచ్ ఈవెంట్ లో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ఆస్ట్రోనాట్స్ స్పేస్ సూట్ లో పాల్గోవడం అందరినీ విశేషంగా అలరించింది. ముగ్గురు శాస్త్రవేత్తలు ఒక యాడ్ స్కిప్ చేసి, క్లిష్టమైన స్థితిలో ఉన్న రోగిని పట్టించుకోకుండా యూట్యూబ్‌లో వీడియో చూడటానికి వేచి ఉండటంతో టీజర్ హిలేరియస్ గా ప్రారంభమవుతుంది. వారు తమ స్థావరాన్ని నగరం నుండి ఓ గ్రామానికి మార్చారు, అక్కడ వారు A నుండి Z సొల్యూషన్‌లను ప్రారంభిస్తారు. అయితే, వారికి గ్రామంలోని నిధిని కనుగొనే మరో ఎజెండా ఉంది. ఈ క్రమంలో గ్రామంలో బ్లాక్ మ్యాజిక్ జరుగుతున్నట్లు గమనిస్తారు. టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ...ఈ సినిమాని పూర్తిగా ఇంగ్లీష్‌లో తీసి హాలీవుడ్ లో విడుదల చేయాలని అనుకున్నాం. ఇది పాన్ వరల్డ్ సినిమాలా ఎక్కడ రిలీజ్ చేసి ఆడుతుంది. ఇలాంటి పాయింట్ తో సినిమా ఇప్పటి వరకూ ఎవరూ తీయలేదు. మా ముగ్గురు పాత్రలకు ప్రేక్షకులు విపరీతంగా కనెక్ట్ అవుతారు. రెండుగంటల పాటు పొట్ట చెక్కలయ్యేలా నవ్వుతారు. అందులో డౌట్ లేదు. ఈ సినిమా గుప్తా నిధులు గురించి. దాని కోసం ముగ్గురు శాస్త్రవేత్తలు ఏం చేశారనేది చాలా ఆసక్తిగా వుంటుంది. ఈ సినిమా చేయడం చాలా ఆనందంగా వుంది. సునీల్ గారికి యువీ క్రియేషన్స్ ధన్యవాదాలు. దర్శకుడు హర్ష గురించి చాలా చెప్పాలి. తనతో వర్క్ ని చాలా ఎంజాయ్ చేశాం. ఈ డ్రెస్ తో షూటింగ్ చేయడం కష్టం అనిపించినప్పటికీ ఎంజాయ్ చేశాం. చాలా కొత్త లోకేషన్స్ లో ఈ సినిమా చేశాం. శ్రీకాంత్ గొప్పగా ఆర్ట్ డైరెక్షన్ చేశారు. సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మార్చ్ 22న థియేటర్స్ లో కలుద్దాం'' అన్నారు. ప్రియదర్శి మాట్లాడుతూ.. టీజర్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. ట్రైలర్, సినిమా ఇంకా అద్భుతంగా వుంటాయి. మార్చ్ 22న సినిమా వస్తుంది. తప్పకుండా అందరూ చూడాలి' అని కోరారు. దర్శకుడు శ్రీ హర్ష కొనుగంటి మాట్లాడుతూ.. టీజర్ ని చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ట్రైలర్ కూడా బావుటుంది. మార్చి 22న తప్పకుండా అందరూ సినిమా చూడాలి'' అన్నారు. చిత్ర యూనిట్ సభ్యులంతా పాలగొన్న టీజర్ లాంచ్ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.



# భూతద్ధం భాస్కర్ నారాయణ చాలా బలమైన పాత్ర చేశాను

**: హీరోయిన్ రాశి సింగ్**

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్ధం భాస్కర్ నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమాకి పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో అలరించిన ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. మార్చి 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రంలో హీరోయిన్ గా నటించిన రాశి సింగ్ విలేకరుల సమావేశంలో భూతద్ధం భాస్కర్ నారాయణ పంచుకున్నారు. మాది రాయ్ పూర్. ఢిల్లీ యూనివర్శిటీలో చదువుకున్నాను. పరిశ్రమలోకి వచ్చే ముందు ఏడాది కాలం పాటు ఎయిర్ హోస్టెస్ గా ఉద్యగం కూడా చేశాను. అయితే చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి వుంది. చిన్నప్పడే హీరోయిన్ అయిపోవాలని బలంగా కోరుకున్నాను(నవ్వుతూ). చాలా హార్డ్ వర్క్ చేసి సినిమాల్లోకి వచ్చాను. సంతోష్ శోభన్ తో నటించిన ప్రేమ్ కుమార్ గత ఏడాది విడుదలైయింది. ఆహ లో పాపం పసివాడు చేశాను. ఇప్పుడు శివ కందుకూరి గారితో భూతద్ధం భాస్కర్ నారాయణ లో నటించాను. మేము మొదట్లో ముంబైలో వుండేవాళ్ళం. ఇప్పుడు హైదరాబాద్ కి షిఫ్ట్ అయిపోయాం. టాలీవుడ్ ఇండస్ట్రీ, హైదరాబాద్ నాకు చాలా నచ్చింది. తెలుగులో మాట్లాడటం కూడా నేర్చుకున్నాను. ఈ సినిమా హీరోయిన్ కోసం చాలా కాలంగా అన్వేషిస్తున్నారు. తెలుగు రావడంతో పాటు ఓ కొత్త అమ్మాయి కోసం ప్రయత్నిస్తున్నారు. అలాంటి సమయంలో అనుకోకుండా ఈ సినిమా ఆడిషన్ కి వెళ్ళా. డైరెక్టర్ గారు అనుకున్న పాత్రలో నన్ను పర్ఫెక్ట్ ఛాయిస్ అనుకున్నారు. ఇందులో నా పాత్ర పేరు లక్ష్మీ, చాలా నేచురల్ గా వుంటుంది. ఈ కథ విన్నప్పడు షాకింగా అనిపించింది. చాలా బలమైన పాత్ర నాది. ఇందులో సస్పెన్స్ థ్రిల్ రొమాన్స్ పాటలు అన్నీ వున్నాయి. ఇందులో రిపోర్టర్ గా కనిపిస్తాను. తర్వాత ఏం జరుగుతుందనే సస్పన్స్ ఇందులో ఆద్యంతం వుంటుంది. క్లైమాక్స్ ని చివరి వరకూ ఎవరూ గెస్ చేయలేరు. శ్రీచరణ్ పాకాల ఇచ్చిన మ్యూజిక్ గూస్ బంప్స్ తెప్పించింది.

# కలియుగం పట్టణంలో నుంచి పాట విడుదల



టాలీవుడ్‌లో ప్రస్తుతం న్యూ ఏజ్ ఫిల్మ్ మేకింగ్ కనిపిస్తోంది. కొత్తగా వస్తున్న టీం విభిన్న కథలతో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. కొత్త దర్శక నిర్మాతలు, హీరోలు డిఫరెంట్ కాన్సెప్ట్‌లను ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలో నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తిక్, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న 'కలియుగం పట్టణంలో' అనే ఓ డిఫరెంట్ మూవీ రాబోతోంది. కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్ రెడ్డి చూసుకుంటున్నారు. రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు కలిసి సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. మార్చి 22న రాబోతోన్న ఈ మూవీలో చిత్రా శుక్లా ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. టాలీవుడ్‌లో ఇది వరకు ఇలాంటి కాన్సెప్ట్‌తో సినిమాలు రాలేదు. సరికొత్త పాయింట్‌తో మంచి సందేశాన్ని ఇస్తూ కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా దర్శక నిర్మాతలు ఈ చిత్రాన్ని రూపొందించారు. రీసెంట్ గా మార్చి 22న విడుదల చేస్తున్నామని చిత్రయూనిట్ విడుదల చేసిన రిలీజ్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. ఇక తాజాగా రిలీజ్ చేసిన 'జో జో లాలీ అమ్మ' పాటతో మదర్ సెంటిమెంట్ ఉంటుందని చెప్పేశారు. ఈ పాటను ప్రముఖ దర్శకుడు వశిష్ట రిలీజ్ చేశారు. పాట చాలా బాగుందని చిత్రయూనిట్‌ను అభినందించారు. సినిమా పెద్ద హిట్ అవ్వాలని యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. భాస్కరభట్ల రాసిన సాహిత్యం, అనురాగ్ కులకర్ణి గాత్రం, అజయ్ అరసాద వినసొంపైన బాణీ ఇలా అన్నీ కలిపి మరో ట్రెండ్ సెట్టర్ లాలి పాట వచ్చినట్టుగానే అనిపిస్తుంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. కడప జిల్లాలోనే షూటింగ్‌ను ఫినిష్ చేశారు. 45 రోజుల కాల వ్యవధిలో సినిమా షూటింగ్ ఎటువంటి ఆటంకాలు లేకుండా, విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. మార్చి 22న ఈ మూవీని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# మార్చి 1న 'రాధా మాధవం'

వినాయక్ దేశాయ్, అపర్ణా దేవీ హీరో హీరోయిన్లుగా గోనాల్ వెంకటేష్ నిర్మించిన అందమైన ప్రేమ కథా చిత్రం 'రాధా మాధవం'. ఈ మూవీకి దాసరి ఇస్సాకు దర్శకత్వం వహించారు. వసంత్ వెంకట్ బాలా ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలను అందించారు. ఇప్పటికే రాధా మాధవం సాంగ్, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీసినిమాపై పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం మార్చి 1న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో నిర్మాత గోనాల్ వెంకటేష్ మాట్లాడుతూ.. 'మా సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మార్చి 1న మా చిత్రం రాబోతోంది. ఓ అందమైన ప్రేమ కథా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మా సినిమాను ఆడియెన్స్ ఆదరించి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. దర్శకుడు దాసరి ఇస్సాకు మాట్లాడుతూ.. 'కథ విన్న వెంటనే నాకు చాలా నచ్చింది. మా రైటర్ అద్భుతంగా కథను రాశారు. రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా ఈ కథను రాశారు. కథ విన్న తరువాత నాకు వినాయక్ గుర్తొచ్చాడు. ఆయన హైట్‌కు తగ్గ హీరోయిన్‌ను వెతికాం. చివరకు అపర్ణా దేవి గారు కనిపించారు. ఆమె చక్కగా నటించారు. హీరో వినాయక్ దేశాయ్ మాట్లాడుతూ.. 'మా నిర్మాత వెంకటేష్ గారు సహకరించడం వల్లే ఈ సినిమా ఈ స్థాయి వరకు వచ్చింది. కొత్త హీరో అని చూడకుండా నాపై నమ్మకంతో ఈ చిత్రాన్ని నిర్మించారు. నేను డ్యాన్స్ టీచర్. రాధా మాధవం అందమైన ఓ ప్రేమ కథా చిత్రం. ఈ చిత్రంలో యాక్షన్ సీక్వెన్స్ ఎంతో సహజంగా ఉంటాయి. హీరోయిన్ మలయాళీ అమ్మాయి. పైగా క్లాసికల్ డ్యాన్సర్. అలాంటి అమ్మాయితో నటించడం ఆనందంగా ఉంది. పార్థు మా చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. మార్చి 1న మా చిత్రం రాబోతోంది. ప్రేక్షకులంతా మా సినిమాను చూసి సక్సెస్ చేయాలి' అని అన్నారు.

# సినీ సామాజిక వేత్త విజయ్ వర్మ కు అమెరికా తెలుగు అసోసియేషన్ ఆటా ఆహ్వానం



సినిమా రంగంలో నటునిగా , దర్శక నిర్మాతగా వుంటూ పలు గ్రామీణ ప్రాంతాలలో గ్రామ స్వరాజ్య ఫౌండేషన్ వ్యవస్థాపిక అధ్యక్షునిగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న వీస్ విజయ్ వర్మ పాకలపాటి ని ప్రతిష్టాత్మిక అమెరికా తెలుగు అసోసియేషన్ ఆటా అమెరికా లో నిర్వహిస్తున్న ఆటా సభలకి విచ్చేయాలని ఆహ్వానించింది. భారత తెలుగు ఔనత్యాన్ని వ్యక్తీకరించపరిచే ఈ అవకాశం రావడం పట్ల వీస్ విజయ్ వర్మ పాకలపాటి ఆనందం వ్యక్తం చేస్తూ ప్రపంచ దేశాలను పర్యటించడం ద్వారా ఆయా దేశాలలో నెలకొన్న అవకాశాలను నేటి యువతకు మార్గదర్శకం చేయగలుగుతున్నాని వీస్ విజయ్ వర్మ పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఆటా అనిల్ రెడ్డి గారికి , తన పేరుని సిఫార్స్ చేసిన ప్రముఖ మిమిక్రి కళాకారులు మిమిక్రి రమేష్ మరియు నటులు సాల్మోన్ షానీ కి విజయ వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.